నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 258 • పేజీలు : 8 • సోమవారం 10 జూన్ 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati






# మోదీ అనే నేను

## ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం

"వరుసగా మూడో సార్వత్రిక ఎన్నికల్లోనూ భాజపాను విజయపథంలో నడిపించిన నరేంద్ర మోదీ.. తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ తర్వాత అంతటి ఘనత సాధించిన నేతగా చరిత్ర సృష్టించారు.. నెహ్రూ తర్వాత ఏ ప్రధానీ వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈ స్థాయిలో గెలిపించిన దాఖలాల్లేవు. 2014లో మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 2019లోనూ విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు.. 2024 ఎన్నికల్లోనూ ఎన్డీయేకు 293 స్థానాలు దక్కడంతో మళ్లీ ప్రధానిగా పగ్గాలు చేపట్టే అవకాశం లభించింది"

- మోదీతో ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- 72 మందితో మోదీ జంబో కేబినెట్
- ప్రమాణస్వీకారానికి హాజరైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- వాజ్ పేయీ సరసన మోదీ..
- ప్రమాణస్వీకారంలో ప్రముఖులు సందడి
- దేశ,విదేశాల నుంచి తరలివచ్చిన ప్రముఖులు
- ఈసారి టీడీపీకి రెండు కేబినెట్ స్థానాలు



దిల్లీ, జూన్ 9 : భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. 2014లో మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 2019 లోనూ విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. 2024 ఎన్నికల్లోనూ ఎన్డీయేకు 293 స్థానాలు దక్కడంతో మళ్లీ ప్రధానిగా పగ్గాలు చేపట్టే అవకాశం లభించింది. ఈసారి ఐదుగురు తెలుగు ఎంపీలకు కేంద్ర మంత్రివర్గంలో మిగతా 7లో

### కేంద్రమంత్రిగా రామ్మోహన్ నాయుడు



కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రామ్మోహన్ నాయుడు

### కేంద్రమంత్రిగా పెమ్మసాని





## భారతీయ కార్లకు ఫుల్ డిమాండ్



దిల్లీ,జూన్ 9 : భారతదేశంలో వాహన వినియోగం పెరగటమే కాకుండా.. ఎగుమతులు కూడా పెరిగాయి. గత నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో ఎగుమతులు ఏకంగా 2,68,000 యూనిట్లకు చేరుకున్నట్లు సమాచారం.ఈ సమయంలోనే మారుతి సుజుకి దాదాపు 70 శాతం షిప్‌మెంట్‌లను కలిగి ఉంది.2020-21 మిగతా 7లో

## రాజకీయాలకు పాండియన్ గుడ్‌బై

భువనేశ్వర్, జూన్ 9 : సాధారణ ఎన్నికల ఫలితాలు ఒడిశా రాజకీయాల్లో పెను మార్పులకు కారణమవుతున్నాయి. మాజీ సీఎం నవీన్‌పట్నాయక్ ఆంతరంగికుడు, బిజూ జనతాదళ్(బీజేడీ) కీలక నేత వీకే పాండియన్ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు.ఈ మేరకు ఆదివారం(జూన్9) ఆయన ఒక వీడియో విడుదల చేశారు.ఈ వీడియోలో వీకే మాట్లాడుతూ 'క్రియాశీలక రాజకీయాల్లో నుంచి నేను తప్పుకుంటున్నా. నా ఈ ప్రయాణంలో ఎవరినైనా గాయపరిస్తే సారీ. నాపై మిగతా 7లో



## ఒకే రన్‌వేపైకి రెండు విమానాలు



ముంబై,జూన్ 9 : ఎప్పుడూ రద్దీగా ఉండే ముంబై ఛత్రపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఘోర ప్రమాదం తప్పింది. శని వారం విమానాశ్రయంలోని ఓ రన్‌వే పై ఓ వైపు ఎయిర్ ఇండియాకు చెందిన విమానం అవుతుండగానే అదే రన్‌వేపై వెనుక ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ల్యాండ్ అయింది.టేక్‌ఆఫ్ అవుతున్న విమానం గాల్లోకి ఎగరడంతో తృటిలో పెద్ద ప్రమాదం మిగతా 7లో

## ఏపీలో వేసవి సెలవులు పొడిగింపు

- పాఠశాలల పునః ప్రారంభ తేదీని వెల్లడిస్తూ ప్రకటన జారీ
- ఈ నెల 18న రాష్ట్రంలోని పాఠశాలల్లో మోగనున్న బడిగంట



అమరావతి, జూన్ 9 (ఆంధ్రప్రతిక): ఆంధ్రప్రదేశ్లో పాఠశాలలకు వేసవి సెలవులను ప్రభుత్వం ఒక రోజు పొడిగించింది. పాఠశాలల పునః ప్రారంభ తేదీని వెల్లడిస్తూ మిగతా 7లో

## రామోజీరావు పాడె మోసిన చంద్రబాబు



హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రప్రతిక): రామోజీ గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అంతిమ యాత్ర స్మృతి వనం వద్దకు చేరుకుంది. ఫిల్మ్ సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన అంతిమ యాత్ర.. రామోజీ గ్రూపు సంస్థల కార్యాలయాల మీదుగా స్మారక కట్టడానికి మిగతా 7లో

## రాహుల్ కీలక వ్యాఖ్యలు



- నీట్- యూజీ పరీక్ష- 2024లో అవకతవకలు జరిగాయి
- విద్యార్థుల తరుపున ఇదే అంశంపై పార్లమెంట్‌లో గళమెత్తుతాం...

7లో





## కేంద్ర కేబినెట్..

- ఏపీ నుంచి ముగ్గురు ఎంపీలకు చోటు - కేంద్ర కేబినెట్‌లో రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస్ వర్మ - పురందేశ్వరి, సీఎం రమేష్‌లకు కేబినెట్‌లో దక్కని అవకాశం

విజయవాడ,జూన్ 9 (ఆంధ్రప్రతిక): కేంద్ర కేబినెట్‌లో ఏపీ నుంచి ముగ్గురు ఎంపీలకు చోటు దక్కింది. ఒక సీనియర్, ఇద్దరు జూనియర్ ఎంపీలకు ఛాన్స్ లభించింది. ఒక బీసీ, ఇద్దరు ఓసీలకు కేబినెట్‌లో స్థానం లభించింది.కేంద్ర కేబినెట్‌లో కింజరాపు మిగతా 7లో

## రాజధాని ప్రాంతంలో సిఎస్ పర్యటన..

- ఆగిన నిర్మాణ పనులపై సిఎస్ నీరబ్ కుమార్ ఆరా
- రాజధానిలో పరిశుభ్రత పనులు పూర్తి చేస్తాం..
- గత ఐదేళ్లుగా ఎలాంటి పనులు చేయని ప్రభుత్వం..
- 34 ప్రాంతాల్లో త్వరితగతిన పనులు పూర్తి చేస్తాం..



అమరావతి, జూన్ 9 (ఆంధ్రప్రతిక): రాజధానిలో ఆగిపోయిన నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పరిశీలించారు. ఉద్దండరాయునిపాలెంలో ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని, సీఆర్డీయే కార్యాలయాన్ని, ప్రజాప్రతినిధుల మిగతా 7లో



## మద్యం అమ్మకాల్లో మార్పులు..

- ఏపిలో మద్యం పాత బ్రాండ్ల అమ్మకాలు షురూ
- ఏపిలో మందుబాబులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్
- గతంలో అమలు చేసిన మద్యం విధానం పైన ఆరోపణలు

అమరావతి, జూన్ 9 (ఆంధ్రప్రతిక):ఏపీలో మందుబాబులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పేందుకు సిద్దమైంది. ఈ నెల 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం మిగతా 7లో

## ముగిసిన రామోజీరావు అంత్యక్రియలు



- దివికేగిన అక్షర సూరీడు రామోజీరావు ..
- ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి
- రామోజీరావు చితికి నిప్పంటించిన కుమారుడు..
- 'జోహార్ రామోజీరావు' నినాదాల మధ్య అంత్యక్రియలు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రప్రతిక): అక్షర యోధుడు, రామోజీ గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీ రావు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో పూర్తిచేశారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. రామోజీ ఫిల్మ్ మిగతా 7లో

## గాజాలో ఆగని దాడులు

- నలుగురు బందీలను రక్షించిన ఇజ్రాయెల్
- ఈ ప్రయత్నంలో భారీ పోరు..94 మంది మృతి
- రోజురోజుకూ తీవ్రస్థాయికి గాజాలో పోరు
- హమాస్ చెరలో ఇంకా 120 మంది బందీలు



జెరూసలెం,జూన్ 9 : గాజాలో పోరు రోజు రోజుకూ తీవ్రస్థాయికి చేరుకుంటోంది. హమాస్ చెరలో చిక్కుకున్న బందీలను రక్షించడమే లక్ష్యంగా సెంట్రల్ గాజాలో మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ముచ్చటగా మూడోసారి

నరేంద్రమోదీ అనుకున్నది సాధించారు.వరుసగా మూడోసారి కూడా ప్రధాని పీఠాన్ని కైవసం చేసుకున్నారు,రికార్డులతో చరిత్రకెక్కారు. తనతో పాటు తన పార్టీకి కూడా చరిత్ర పుటల్లో చోటు కల్పించారు.మూడు సార్లు వరుసగా గెలిచి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సాధించిన ఘనతనుతానూ సాధించారు.అటల్ బిహారీవాజ్ పెయి తర్వాత మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రెండో కాంగ్రెసేతర ప్రధానిగానూ కీర్తికిరీటాన్ని తలపై పెట్టుకున్నారు.అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన మొదటి కాంగ్రెసేతర నేతగాతన ప్రత్యేక ముద్రను చరిత్రపై వేసుకున్న మోదీ అన్ని రకాలుగానూ సాధకుడు,మహర్జాతకుడు.నరేంద్రమోదీ ప్రధానిగా పదవి చేపట్టిన తర్వాత కొత్త నిబంధనలు తెరపైకి తెచ్చారు.75 ఏళ్ళు దాటినవారు పదవిలో ఉండకూడదన్నది ఆ నిబంధన.2025 సెప్టెంబర్ 17 వ తేదీకి మోదీకి 75 ఏళ్ళు నిండుతాయి.ఆయన తెచ్చిన నిబంధన ప్రకారం చూస్తే,ఆయన పదవిని వదులుకోవాలి.అది జరిగేపని కాదని ఈ మధ్య తరచుగా మోదీ,అమిత్ షా వదిలిన వ్యాఖ్యలు బట్టి అర్థం చేసుకోవచ్చు. మోదీ ఈ భూమిపై వున్నంతకాలం ఆయన ఈ దేశానికి ప్రభువని వారి మాటలే చెబుతున్నాయి. 2047 వరకూ కూడా ఉంటాననే విశ్వాసం,ఉండాలనే ఆశ కూడా మోదీ ఎన్నికల ప్రచారం సందర్భంలో వ్యక్తం చేశారు.తన జన్మ కూడా మిగిలిన మనుషుల వంటిది కాదని,దైవసంకల్పంతో ఈ నేలపైకి దిగివచ్చిన కారణజన్ముడననే అర్థాలు ధ్వనించే విధంగా ఎన్నికల వేళ మోదీ మాట్లాడిన మాటలను ప్రపంచమంతా విన్నది.సుపరిపాలకుడిగా పాలన అందించి,అభివృద్ధి చూపి, నిరుద్యోగం మాపి, ధరలను తగ్గించి,ఆరోగ్యాన్ని పెంచి, సమత శాంతులను స్థాపించి 100 ఏళ్ళు కాదు, వెయ్యేళ్లు పరిపాలించినా ఎవ్వరూ కాదనరు,అందరూ హర్షిస్తారు. ఆయురారోగ్యాలతో చిరకాలం వర్థిల్లమని ఎల్ల ప్రజ కూడాఆశీర్వదిస్తుంది.మోదీ ఆ దిశగా సాగాలని ఆకాంక్షిద్దాం,అభినందిద్దాం.ఎక్కడో గుజరాత్ లోని నిరుపేద కుటుంబంలో పుట్టి,ముఖ్యమంత్రిగా,ప్రధానమంత్రిగా సుదీర్ఘకాలం ఈ భూమిని ఏలిన ఏలికగా నరేంద్రమోదీ చరితార్థుడు, యోగపురుషుడు. ప్రజాస్వామ్య సౌందర్యానికి, రాజ్యాంగ విశిష్టతకు మోదీ వంటివారి విజయజీవితాలు ప్రతీకలు.పేదల బతుకులు తెలిసిన వ్యక్తిగా,ప్రజాస్వామ్యం అందించిన పదవీభోగాలను అనుభవించిన నేతగా, ఆర్ ఎస్ ఎస్ నుంచి దేశభక్తి పాఠాలను చిన్ననాటి నుంచి వంటపట్టించుకున్న ,క్రమశిక్షణ నేర్చుకున్న భారతీయుడిగా దేశంలోని ప్రతి పౌరుడికి ఆ సుగంధాలను పంచిపెడితే,దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపిస్తే,ప్రపంచానికి తలమానికంగా నిలబెడితే అంతకంటే కావాల్సిందేముంది?స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని పాలించిన జవహర్ లాల్ నెహ్రూ,పీవీ నరసింహారావు,వాజ్ పెయి వంటి ప్రధానులను మరపింపజేయవచ్చు.ఆ దిశగా మోదీ అడుగులు వెయ్యాలి.2014 నుంచి 2024 వరకూ పదేళ్లపాటు తిరుగులేని నేతగా,ఎదురులేని ప్రధానిగా నరేంద్రమోదీ వెలిగిపొయ్యారు. ఆ వెలుగులనుఅందించింది ఆయన ఆధ్వర్యంలో రెండు పర్యాయాలు బిజెపి సాధించిన గొప్ప మెజారిటీ.ఏ పార్టీతో అవసరం లేకుండాసొంతకాళ్ళపైనే బిజెపి ప్రభుత్వం నిలబడింది ఇన్నాళ్లు.కారణాలు ఏవైనా ఎన్డీఏ కూటమి నుంచి చాలా మిత్రపక్షాలు వెళ్లిపోయాయి.ఎందరు వెళ్లిపోయినా?మోదీ ఎవ్వరినీ లెక్కచెయ్యలేదు.ఆ ధైర్యాన్ని పార్టీకున్న బలమే ఇచ్చింది.ఇప్పుడు అలా కాదు.ప్రభుత్వాన్ని కాపాడుకోవాలంటే మిత్రపక్షాలపై ఆధారపడక తప్పదు.పక్కలో బల్లెం వంటి నితీష్ కుమార్ వున్నారు.ఆయన ఎప్పుడు ఎవరితో ఎలా ఉంటారో ఎవ్వరికీ తెలియదు.ప్రధానమంత్రి కావాలనే ఆశవున్నవారిలో ఆయనా వున్నారు.గతంలో కంటే బలాన్ని బాగా పుంజుకున్న కాంగ్రెస్ కూటమి ( ఇండియా ) మోదీని అధికారం నుంచి ఎప్పుడు దింపాలా?అని కాచుకొని కూర్చుంది.నితీష్ కుమార్ కు ప్రధాని పదవిని ఆశ చూపించినట్లు వార్తలొచ్చాయి.అదంతా ఉత్తిదేనని చెప్పినా,రేపో ఎల్లుండో అది నిజం కాదని చెప్పలేం. అట్లే బిజెపి అగ్రనాయకుల మధ్య కూడా బోలెడు అసంతృప్తులు వున్నాయి.ఈ నివురుకప్పిన నిప్పులు ఎప్పుడు గుప్పుమంటాయో చెప్పలేం. మోదీ - అమిత్ షా ద్వయం అధికారంలోకి వచ్చాక ఆర్ ఎస్ ఎస్ - బిజెపి బంధాలు గతం వలే లేవనే వార్తలు వినపడుతున్నాయి.మిగిలిన విషయాలు ఎట్లా వున్నా బిజెపి అధికారంలో ఉండడమే తమకు శ్రేయస్కరం అనే భావనతో కంఠంలో గరళం మోస్తూ ఆర్ ఎస్ ఎస్ నేతలు కొందరు ఉన్నారనే ప్రచారం కూడా లోకంలో వుంది.అటు విపక్ష ఇండియా కూటమిని -ఇటు పార్టీలోని అంతర్గత అసంతృప్తులను- ఇంకోవైపు ఎన్డీఏ కూటమిలో పక్కలో బల్లెం వున్న నేతలను-మరోపక్క ఆర్ ఎస్ ఎస్ ను చాలా జాగ్రత్త చూసుకుంటూ ముందుకు సాగాల్సిన పరిస్థితిలోనే మూడోసారి కుర్చీ ఎక్కిన ప్రధాని మోదీ వున్నారు.రాజ్య సభలో కొంత ఊరట వున్నా,లోక్ సభలో బలంగా వున్న ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాల్సిన స్థితి నేడు అధికార ఎన్డీఏ పక్షానికి వుంది.ఏకస్వామ్యంగా ముందుకు వెళ్లే దారులు మూసుకుపోతున్నాయి.పార్టీపై పట్టును,ప్రభుత్వంపై అధికారాన్ని నిలబెట్టుకుంటూ నరేంద్రమోదీ ముందుకు నడవాల్సి వుంటుంది.మీడియా కూడా మునుపటి వలే వుండకపోవచ్చు.ప్రశ్నించే పరిస్థితులు రావచ్చు,తప్పులు ఎత్తిచూపే స్థితి పెరుగవచ్చు.ఇప్పటి దాకా మోదీ నడచిన విధానం వేరు.ఇక నుంచి వైఖరి మార్చుకోవాల్సివుంటుంది.సరే! వ్యూహ ప్రతి వ్యూహాలు తెలిసిన నేతగా,ఇండియా కూటమిని చీల్చవచ్చు,ప్రతిపక్షాన్ని బలహీనం చెయ్యవచ్చు,మళ్ళీ తన బలాన్ని పెంచుకోవచ్చు. ఎన్ని చేసినా?ఇది సంకీర్ణ ప్రభుత్వమే.బిజెపికి సొంత మెజారిటీ లేదన్నది ప్రతిక్షణం గుర్తుపెట్టుకోవాల్సివుంది. వీటన్నిటి కంటే ముఖ్యం ప్రజల హృదయాలను గెలవాలి,వారిలో ఆగ్రహం పెరగకుండా చూసుకోవాలి, సదా వారి ఆశీస్సులు పొందాలి.సత్ సంకల్పంతో, మహదాశయంతో ముందుకు నడిస్తే,దేశాన్ని నడిపిస్తే ప్రజలు నరేంద్రమోదీకి బ్రహ్మరథం పడతారు,బిజెపిని బ్రహ్మాండంగా సింహాసనంపైచూసుకుంటారు. ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా పీఠాన్ని అధిరోహించిన నరేంద్రమోదీకి, కొలువుతీరిన కొత్త మంత్రిమండలికి శుభాకాంక్షలు అందిద్దాం.విపక్షం ప్రజాపక్షం వహిస్తేనే బలమైన ప్రతిపక్షంగా నిలుస్తుంది.మా నేతగా నువ్వు ఉండమని కాంగ్రెస్ అంటోంటే,నాలుగురోజులు ఆలోచించుకొని చెబుతాననడం రాహుల్ అవివేకానికి పరాకాష్ఠ.ఇప్పటికే అనేకసార్లు కాడిపడేసిన నేతగా రాహుల్ కు పేరు ఉండనే వుంది. రాహుల్ మారాలి,దృఢంగా ఉండాలి.రెండు చోట్ల నుంచి లోక్ సభకు ప్రజలు గెలిపించారంటే తాము పెంచుకున్న విశ్వాసం.అది ఎరిగి రాహుల్ మెలగాలి.మంచి అధికార పక్షం ఎంత ముఖ్యమో - బలమైన ప్రతిపక్షం కూడా అంతే ముఖ్యం.మంత్రుల మంచాలు ( బెర్త్ లు)తెలిసిన తర్వాత మళ్ళీ మాట్లాడుకుందాం.

# ఉద్యమ 'కణిక' పొణకా కనకమ్మ



తొమ్మిదేళ్ళ వయసులోనే వివాహం జరిపించారు. 150 ఎకరాల స్థిరాస్తికి వారసురాలైంది. కుటుంబ నిర్వహణ కన్నా స్వాతంత్ర్య పోరాటం, స్త్రీ విద్య, సాంఘిక సేవ లాంటి అంశాల పట్ల మక్కువ కనబరచేవారు. ఖద్దరు ధరించటమే కాక తాను స్వయంగా నేసిన పంచెను గాంధీజీకి కానుకగా పంపించారు. గాంధీజీ దర్శనమైనప్పుడు తన వంటిపై ఉన్న బంగారమంతా అమ్మి విరాళంగా అందజేశారు. ఉద్యమకారిణిగా అరెస్టయి, జైలు జీవితం గడిపారు. గ్రామానికి ఏ నాయకుడు వచ్చినా వారింట్లోనే భోజనాలు ఏర్పాటు చేసేవారు. స్వాతంత్ర్య పోరాటం, సంఘసేవ కార్యక్రమాలు, విద్యా వసతులు ఏర్పాటు లాంటి పవిత్ర అంశాలకు ప్రాధాన్యత నివ్వటంతో ఆస్తి హరించుకుపోయింది. ఒక్కగానొక్క కూతురు అకాల మృత్యువాత పడింది. "ఉద్యమ కణిక"లా కీర్తింపబడిన పొణకా కనకమ్మ అస్వస్తురాలై పోయింది. పొణకా కనకమ్మ 1892 జూన్ 10న జన్మించారు. నెల్లూరు జిల్లాలోని పొట్లపూడి ఈమె జన్మస్థలం. మరుపూరు కొండారెడ్డి, కావమ్మలు వీరి తల్లిదండ్రులు. వీరిది సంపన్న కుటుంబమే. బాల్యవివాహాలు అప్పటి ఆచారం. దాని ప్రకారం తొమ్మిదేళ్ళ వయసులోనే కనకమ్మకు వివాహం జరిపించారు తల్లిదండ్రులు. ఆ రోజుల్లో బయట సంబంధాలు వెదకటం కన్నా మేనరికాలకే ప్రాధాన్యం ఇస్తుండేవారు. మేనమామ పొణకా సుబ్బరామిరెడ్డితో వివాహం జరిపించి చేతులు దులుపుకున్నారు. కనకమ్మ కాపురానికి వెళ్ళేనాటికి 150 ఎకరాల స్థిరాస్తి ఉంది సుబ్బరామిరెడ్డికి. వయసు పెరిగిన కొద్దీ సంఘసేవ పట్ల మక్కువ కనబరచేవారు. అదే కాలంలో స్వాతంత్ర్య ఉద్యమం కూడా ఊపందుకుంది. దాని పట్ల కనకమ్మ ఆకర్షితురాలైనారు. భర్త సుబ్బరామిరెడ్డి ప్రోత్సాహం కూడా ఉంది. ఆ దంపతు లిద్దరూ "సుజన రంజని" అనే సంఘం స్థాపించారు. ఈ సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టింది. తమ పరిసర గ్రామ ప్రజలు అనారోగ్యంతో ఉన్నారని తెలిస్తే వెంటనే వెళ్లి వారి కవసరమైన మందులివ్వటమే కాక ఉపచారాలు కూడా చేసి వచ్చేవారట. కుల, మతాల పట్టింపులు లేకుండా హరిజనవాడలకు కూడా వెళ్లి మందులు పంచటంతో పాటు ఆహార పదార్థాలు కూడా పంపేవారట. ఆ రోజుల్లో 'కలరా' మహమ్మారి ప్రబలంగా ఉండేది. అది సోకిందని తెలిస్తే బంధువులు కూడా దగ్గరకు రానిచ్చేవారు కారు. కనకమ్మ అలాంటివి పట్టించుకోకుండా కలరా వ్యాధి గ్రామస్థులకు కూడా సేవలు చేసేవారట. పొట్లపూడి గ్రామానికి ప్రముఖులు ఎవరు విచ్చేసినా కనకమ్మ ఇంటి ఆతిథ్యం స్వీకరించి వెళ్ళేవారు. 1907లో వందేమాతరం ఉద్యమం సందర్భంగా ఆ గ్రామానికి విచ్చేసిన బిపిన్ చంద్రపాల్ సైతం ఒక రోజంతా గడిపారట. 1913లో సుజన రంజని సమాజం స్థాపనతో పాటు వివేకానంద గ్రంథాలయం, బాలబాలికలకు విద్య నందించటం కోసం ఒక పాఠశాలను కూడా పొట్లపూడిలో ఏర్పాటు చేశారు. ఆంధ్ర మహాజన సభ ఐదవ సమావేశం 1917 జూన్ నెలలో నెల్లూరులో జరిగింది. అదే రోజున మహిళలకు ప్రత్యేక సభ కూడా నిర్వహించారు. ఆ సభలో కనకమ్మ అనర్గళంగా ప్రసంగించారు. మహిళలను రాజకీయాల్లోకి ఆహ్వానించాలనే తీర్మానం కూడా చేశారు. ఆ కాలంలోనే అనిబిసెంట్ హోం రూల్ ఉద్యమం మొదలవటం, పొట్లపూడి కూడా ఆ ఉద్యమానికి కేంద్రంగా మారింది. కనకమ్మ రాట్నం పట్టారు. తాను స్వయంగా నేసిన పంచెను గాంధీజీకి కానుకగా పంపి చరిత్ర సృష్టించారు.గాంధీజీ ఆంధ్ర పర్యటనలో ఉన్నప్పుడు 1921 ఫిబ్రవరిలో నెల్లూరు జిల్లాకు విచ్చేశారు. 7వ తేదీన పల్లెపాడులో సత్యాగ్రహ ఆశ్రమం ప్రారంభించారు. ఈ ఆశ్రమం కోసం తన వంటిపై ఉన్న నగలన్నింటిని అమ్మి, ఆ సొమ్మును ఆశ్రమం నిర్మాణానికి విరాళంగా అందజేశారు. గాంధీగారి ద్వారా హితోపదేశాలు విన్న పలువురు మహిళలు తమ బంగారం కూడా అందజేశారు. ఆ తర్వాత కనకమ్మ బంగారు నగలు ధరించకుండానే జీవితం వెళ్ళబుచ్చారు. పెన్నా నది ఒడ్డున ఏర్పాటైన గాంధీ ఆశ్రమం నిర్మాణానికి 12 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు.1923లో కనకమ్మ నెల్లూరు పట్టణంలో కస్తూర్బా బాలికల పాఠశాలను ప్రారంభించారు. వృత్తి విద్యలు నేర్పటం కూడా కొనసాగించారు. టంగుటూరి ప్రకాశం దీన్ని ప్రారంభించారు. 1929లో ఈ పాఠశాల నూతన భవనాలకు గాంధీజీయే పునాదిరాయి వేశారు. 1944 నాటికి ఇది ఉన్నత పాఠశాలగా రూపుదిద్దుకుంది. "నెల్లూరులో చూడదగినది ఏదైనా ఉంటే అది కస్తూర్బా దేవి విద్యాలయమే" అంటూ గాంధీజీ సైతం ఈ పాఠశాలను కొనియాడారు. ఉప్పు సత్యాగ్రహం 1923లో వెల్లువై ప్రవహించింది. దీనిలో కనకమ్మ కీలక భూమిక పోషించారు. పల్లెపాడులో తొలి శిఖరం ఏర్పాటైంది. కనకమ్మ నాయకత్వంలో మైపాడుకు భారీ ప్రదర్శన నిర్వహించబడింది. అధికారులకు ఇది కంటగింపయింది. కనకమ్మ 1930 జూలై 7న అరెస్టయ్యారు. నెల్లూరు, వేలూరు జైళ్లలో ఆరు నెలలు గడిపారు. 1932లో శాసనోల్లంఘన ఉద్యమం ఊపందుకుంది. ఆ ఉద్యమంలో భాగంగా కనకమ్మ సారాయి దుకాణాల ముందు పికెటింగ్ నిర్వహించారు. అరెస్టయ్యారు. 18 నెలలు శిక్ష విధించింది న్యాయస్థానం. సారాయి దుకాణం ముందు కూర్చొని నిరసన తెలుపుతున్న కనకమ్మపై ఉమ్మి వేశాడు ఒక సారాయి దుకాణందారు. అయినా ఆమె సహనం కోల్పోలేదు. పోలీసులు లాఠీలతో మోదారు. భుజానికి బలమైన గాయమైంది. దీర్ఘకాలం అది బాదించింది. జైలు శిక్ష అనుభవిస్తున్న కాలంలో ఆ బాధ ఉధృతమైంది. ఆమె అవస్థను చూసి భయపడిన జైలు అధికారులు 1933 జూన్ 30న ఆమెను విడుదల చేశారు. 1917 నుంచి రచనా వ్యాసంగం ప్రారంభించారు. వ్యాసాలు, కవితలు రచించారు. వీరి రచనలకు ప్రతిష్టాకరమైన గృహలక్ష్మి స్వర్ణకంకణం అందుకున్నారు. 1962లో ఆంధ్ర మహిళా సభ స్వర్ణోత్సవాలు మద్రాసులో జరిగాయి. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. రాజాజీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహారాష్ట్ర గవర్నర్ డా.. సుబ్బరాయన్ కనకమ్మను సత్కరించారు. ఆమె ఔన్నత్యం వెలకట్టలేనిదనటానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు విచ్చేసిన మహాత్మాగాంధీ తిరుగు ప్రయాణంలో వెంకటగిరి రైల్వేస్టేషనుకు వచ్చారు. రైలు రావటం కొంచెం ఆలశ్యమైంది. గాంధీజీ కూర్చోటానికి ఇష్టపడక భారతీరంగా (ఎం.జి. రంగా సతీమణి) భుజంపైన ఒక చేయి, పొణకా కనకమ్మ భుజంపై రెండవ చేయి వేసి "అమ్మా భారతీ దేవీ! పురుషులలో కనిపించే ఉత్సాహం ఆంధ్ర మహిళల్లో కూడా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగానికి మీరిద్దరూ పట్టుగొమ్మలు. కనకమ్మను కలుపుకొని నీవు పనిచేయటం నాకెంతో ఆనందాన్ని కలిగించింది" అని ప్రశంసించారట. విద్యా వికాసంలో, సంఘసేవలో ఉద్యమ కెరటంగా ఎగిసిపడి 'ఉద్యమ కణిక'గా కీర్తింపబడిన పొణకా కనకమ్మ 1963 సెప్టెంబరు 15న మరణించారు.

దాసరి ఆళ్వారస్వామి

# పౌర హక్కుల కోసం పరితపించిన
# మేధావి బాల గోపాల్



పౌరహక్కుల ఉద్యమానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టిన ఘనత బాలగోపాల్ కే దక్కుతుంది. బాలగోపాల్ ఒక మధ్య తరగతి తెలుగు బ్రాహ్మణ దంపతుల ఎనిమిది మంది పిల్లలలో ఐదవ సంతానం- కందాళ్ళ పార్థనాథ శర్మ మరియు రాళ్ళపల్లి నాగమణి దంపతులకు బాలగోపాల్ 1952, జూన్ 10న బళ్ళారి, కర్ణాటకలో జన్మించాడు. ఆయన సోదరులలో ఒకరైన అనంత భారత సైన్యంలో డాక్టర్. . మాతామహుడు: ప్రముఖ సాహితీవేత్త రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ. ఈటీవీ2లో చాలాకాలం తెలుగు వెలుగు కార్యక్రమానికి నిర్వాహకురాలు గా ఉన్న మృణాళిని సోదరి. ఒకటి నుంచి డిగ్రీ వరకు తిరుపతిలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి, వరంగల్ లోని ఆర్ఈసీ నుంచి గణితంలో పీహెచ్‌డీ, 1980లో కాకతీయ విశ్వ విద్యాలయంలో గణిత అధ్యాకు డిగా ఉద్యోగంలో చేరిక, 1985లో ఉద్యోగానికి రాజీనామా, అప్పటి నుంచి హక్కుల ఉద్యమానికే పూర్తిగా అంకితం అయ్యాడు. మూడు దశాబ్దాలుగా అవిశ్రాంత కృషి సలిపిన ప్రముఖ హక్కుల నేత, న్యాయవాది, హేతువాది మేధావి. హైదరాబాద్ లోని గుడిమల్కాపూర్ ప్రియా కాలనీలో నివసించాడు. ఆయన భార్య వసంత లక్ష్మి ఆంధ్రజ్యోతిలో పాత్రికేయురాలు. వారికి ప్రభాత అనే కుమారుడు కలిగాడు. మానవతా విలువల కోసం పోరు సల్పుతు, ఆదివాసీ ఉద్యమం నుంచి విప్లవోద్యమం వరకు, పౌరహక్కుల ఉద్యమం నుంచి మానవ హక్కులు ఉద్యమం వరకు, కూలీ పోరాటం నుంచి భూపోరాటం వరకు అన్నిరకాల ఉద్యమాలతో పెనవేసుకు పోయిన నాయకుడాయన. ఎక్కడ అన్యాయం, వివక్ష, అణిచివేత, అసమానతలు కనిపించినా నిష్కర్షగా, నిక్కచ్చిగా, నిర్భయంగా పోరాడాడు. ఈ క్రమంలో వచ్చిన బెదిరింపుల్ని ఏనాడూ లెక్కచేయలేదు. ఆయనపై ఎన్నోసార్లు భౌతిక దాడులు జరిగినా రెట్టించిన ఉత్సాహంతో పనిచేశాడు. బూటకపు ఎన్‌కౌంటర్లను వెలుగులోకి తేవడంతో పోలీసులు ఆయనపై నక్సలైట్‌గా ముద్ర వేశారు. కొత్తగూడెంలో ఓసారి ఆయనపై దాడికి పాల్పడిన పోలీసులు చనిపోయాడని భావించి, మురికి కాల్వలో పడేసి వెళ్లగా పీడీఎస్‌యూ కార్యకర్తలు ఆయన్ను కాపాడారు. ఆయన మానవ హక్కుల ఉద్యమంతో పూర్తిగా సంబంధం కలిగి ఉన్న తరువాత చాలా కాలం తరువాత న్యాయవాదిగా మారడానికి ఎంచు కున్నాడు. బాలగోపాల్ 1983 మరియు 1997 మధ్య ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ (ఎపిసిఎల్సి) ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ఎపిసిఎల్సి లో అభిప్రాయ భేదాల తరువాత, అతను ఎపిసిఎల్‌సిని వదిలి మానవ హక్కుల ఫోరంను ఏర్పాటు చేశాడు. 26 సంవత్సరాల కాలంలో, అతను ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ దళాలు వేలాది మంది చట్టవిరుద్ధ హత్యల కేసులను నమోదు చేశాడు. 1980 ల చివరలో మావోయిస్టులు చేసిన కిడ్నాప్ వరుస సందర్భంగా, అప్రమత్తమైన సంస్థ ప్రజా బంధు ( ?ఫ్రెండ్స్ ఆఫ్ ది పీపుల్ ) ఆయనను అపహరించి, ఇద్దరు పోలీసు అధికారులను నక్సలైట్ కస్టడీ నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసుల తో సంబంధాలున్నాయని అనుమానించిన ఈ సంస్థ, అపహరణకు గురైన పోలీసులను తిరిగి ఇచ్చిన తర్వాతే ఆయనను విడుదల చేసింది. బాలగోపాల్ 90 దశక ప్రారంభం వరకు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రచురించిన అనేక వ్యాసాలలో మాండలిక మార్క్సిస్ట్ పద్ధతిని అనుసరించాడు. సోవియట్ యూనియన్ పతనంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలగోపాల్ సమాధానాల కోసం మార్క్సిజంలో మానవతావాద సంప్రదాయాలను అన్వేషించడం ప్రారంభించాడు. 90 వ దశకంలో ఆయన వ్యాసాలు ఈ మార్పును ప్రతిబింబిస్తాయి. రాజ్య హింస తోపాటు ప్రైవేటు హింసను ఆయన వ్యతిరేకించాడు. నక్సల్బరీ ఉద్యమానికి ఎంతో మంది కార్యకర్తలను అందించిన ఆయన ఆ తర్వాత క్రమంలో విప్లవపార్టీల వైఖరిని తప్పుబట్టారు. ప్రజలకు చేరువకావడంలో ఎం.ఎల్ పార్టీలు విఫలమయ్యాయని విమర్శిం చారు. ఆయన రాసిన 'నక్సల్బరీ ఉద్యమం, గమ్యం, గమనం', 'చీకటి కోణం' పుస్తకాలు సంచలనం సృష్టించాయి. మావోయిస్టుల హింస చర్యలపై ఆయన బహిరంగంగా విమర్శిం చడం నక్సలైట్ల నుండి తీవ్ర విమర్శలను ఆకర్షించింది. పశ్చిమ బెంగాల్‌లోని లాల్ ఘడ్ లో జరిగిన హింసపై ఆయన చేసిన వ్యాఖ్యల తరువాత, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వర్ రావు... బాలగోపాల్‌ను లాల్ గఢ్ నిరోధక ప్రాంతాన్ని సందర్శించి నిజమైన చిత్రాన్ని తెలుసుకోవాలని సవాలు చేశాడు. ఆయన 2008 లో భారతదేశ ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి సవాళ్ళపై నిపుణుల సమూహంలో సభ్యుడిగా పనిచేశాడు. మానవ హక్కులు అవిభక్త మైనవని ఆయన నమ్మాడు. అతను తన సరళమైన జీవనానికి మరియు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో క్రమం తప్పకుండా కనిపించే విశ్లేషణాత్మక వ్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. ఇపిడబ్ల్యులోని అతని కథనాలలో ఇందిరా గాంధీ పాలన, రిజర్వేషన్ల సమస్య, వివిధ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు మానవ హక్కుల ఉల్లంఘన, గుజరాత్ అల్లర్లు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, భూసేకరణ, ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ, వైయస్ఆర్ ప్రభుత్వం మరియు సిపిఐ-మావోయిస్టుల మధ్య చర్చలు తదితరాలతో ఆయన పాత్ర విడదీయరానిది. రాడికల్ విప్లవం కోసం తాము కృషి చేస్తున్నామని చెప్పుకునే వారి మానవ హక్కుల ఉల్లంఘనను ఆయన తెలుగు వ్యాసం 'చీకటి కోణాలు' లో ప్రత్యక్షంగా ప్రశ్నించారు. మానవ హక్కుల ఫోరం ఏర్పడిన తరువాత, అతను తన కార్యకలాపాలను విస్తరిం చాడు. జమ్మూ కాశ్మీర్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ మరియు ఒరిస్సాలో తీవ్రమైన సామాజిక గందరగోళానికి గురైన ప్రాంతాలను సందర్శించాడు. ఒరిస్సాలో అతని నిజనిర్ధారణ బృందాలు రాయగడ జిల్లాను సందర్శించాయి. ప్రధాన స్రవంతి రాజకీయ పార్టీల పనితీరులో ఉన్న వంచనను ఆయన విశ్లేషించాడు, బహిర్గతం చేశాడు. బాల గోపాల్ దాదాపు ఒక దశాబ్దం క్రితం న్యాయశాస్త్రం అభ్యసించడం ప్రారంభించాడు. పోలీసులు హత్యలను ఎదుర్కోవటానికి సంబంధించిన డజన్ల కొద్దీ కేసులను వాదించాడు. ఎన్‌కౌంట ర్లలో పాల్గొన్న పోలీసులపైన హత్యానేరం నమోదు చేయాలని ఆయన గట్టిగా వాదించి విజయం సాధించాడు. ఈ రాష్ట్రంలో ఆయన అడుగుపెట్టని పల్లె లేదు, పట్టణం లేదు. అరణ్యాల నుంచి జనారణ్యాల వరకూ ఎక్కడ ఏ సమస్య తలెత్తినా ఆయన తప్పని సరిగా ఆ ప్రాంతానికి వెళ్లి అధ్యయనం చేసేవాడు. అందుకే మన భౌగోళిక, నైసర్గిక స్థితిగతులపై ఆయనకున్న జ్ఞానం అపారం. ఆయన అక్టోబర్ 8, 2009 రాత్రి హైదరాబాద్ లోని బంజారా హిల్స్ లో గుండెపోటుతో మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# పూజా విధానంతోనూ యోగ



పూజ అనేది కూడా ఒక యోగ ప్రక్రియ. మనసుతో చేసే వ్యాయామం. మన తెలివితేటలు, జ్ఞానం పెరగడానికి ....మన మెదడుని మనమే ట్యూన్ చేసుకునే ప్రక్రియ.దీప ప్రజ్వలనం అనేది..... త్రాటకం అనే యోగ ప్రక్రియ.రోజూ ఓ మూడు నిమిషాలు నూనె దీపాన్ని తదేకంగా చూస్తే.... కంటి జబ్బులను అరికట్టవచ్చు అని పెద్దలు చెప్పిన మాట. ఏదైనా కష్టమైన మంత్రాన్ని ఓ 11 సార్లు జపిస్తే.. నాలిక మొద్దుబారదు.అది నాలికకు ఎక్సర్‌సైజ్. అందువల్ల ఎటువంటి కష్టమైన పదాలనైనా పలకగలిగే శక్తి వస్తుంది ధారణ శక్తి పెరుగుతుంది. భాష మీద పట్టు పెరిగితే...స్టేజ్ ఫియర్ కూడా పోతుంది. పూజ అంటే చాదస్తం కాదు .మన ఆరోగ్యం, మన జ్ఞానానికి సంబంధించిన విషయమని చెప్పండి. మన హిందూ ధర్మాన్ని ప్రోత్సహించండి.అదే సమయంలో మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండే విధంగా పిల్లలను తయారు చేయాల్సిన భాధ్యత కూడా పెద్దవారిపై ఉంది.....దేవుడంటే ఏంటి? పూజ చేయక పోతే ఏమవుతుంది? అని...చిన్నపిల్లలే కాదు ..నేడు చదువుకున్న పెద్దవాళ్ళు కూడా అడిగే ప్రశ్న ఇది. మనవాళ్లు వెంటనే చెప్పే సమాధానం.. ' అలా మాట్లాడితే కళ్లుపోతాయి' అని మనకు భవవంతుని గురించి అవగాహన లేనప్పుడు... చెప్పడం చేతగానప్పుడు ... మనం వాడే మాట అదే!. కళ్ల పోగొట్టడానికి దేవుడేం శాడిస్ట్ కాదు గదా !. మనం చెప్పా ల్సిన సమాధానం అది కాదు. తెలియని వారికి అలా చెప్ప డం వల్ల ...వారికి దేవునిపై మనసు విరిగే ప్రమాదం ఉందని గ్రహించాలి.

# కూటమి విజయం చారిత్రాత్మకం

## టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంఎస్ బేగ్



**విజయవాడ పశ్చిమ, జూన్ 9, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి విజయం చారిత్రాత్మకమైనదని తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంఎస్ బేగ్ కొనియాడారు. ఆదివారం వించిపేటలోని ఎంఎస్ బేగ్ కార్యాలయం వద్ద రాష్ట్రంలో తెలుగుదేశం-బిజెపి- జనసేన కూటమి ఘనవిజయం సాధించడం, కూటమి అభ్యర్థులు కేశినేని శివనాథ్ (చిన్ని), యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)ల అఖండ విజయాన్ని హర్షిస్తూ కేక్ కటింగ్, బాణాసంచా, డీజే సంగీతం ద్వారా సంబరాలు అంబరాన్ని తాకే విధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ బేగ్ మాట్లాడుతు జగన్మోహన్ రెడ్డి చేసిన నిరంకుశ పాలన ప్రజలకు ఇబ్బందులకు గురి చేయటం వల్లనే ప్రజలు మరొక్కసారి తప్పు చేయకూడదని తెలివితో ధర్మం వైపు నిలబడి కూటమి అభ్యర్థులను గెలిపించడం హర్షణీయమని అన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపులో తెలుగు యువత పాత్ర అనిర్వచనమని వారి సేవలను కొనియాడారు. తెలుగుయువత ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీ పైలా సతీష్ మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో యలమంచిలి సుజనా చౌదరి గెలవరని వైసిపి పేటీఎంబ్యాచ్ వాట్సాప్‌లలో నియోజకవర్గ ప్రజలకు తెలిసే విధంగా హల్చల్ చేశారని, ఆ సమయంలో మైనార్టీ నాయకులు ఎంఎస్. బేగ్ కూటమి అభ్యర్థులకు బాహుబలిలా అండగా నిలిచారని ఎంఎస్ బేగ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుయువత ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి మైలపల్లి రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందడానికి సిద్ధంగా ఉందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్ మాట్లాడుతూ ఇకనైనా జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని తన వ్యక్తిత్వాన్ని మార్చుకోవాలని అన్నారు. ఇకనైనా తనపై ఉన్న ఈడీ కేసుల విచారణకు సహకరించి తన తప్పులకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని, అలాగే దేవుడు జగన్మోహన్ రెడ్డికి సద్బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బెవర సుధాకర్, జిల్లా బీసీ సెక్రటరీ బూర కనకారావు, సీనియర్ నాయకులు వడిపిన రాము, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భానుప్రకాష్, డివిజన్ అధ్యక్షులు సందక సురేష్, దేవరకొండ చక్రవర్తి, డివిజన్ తెలుగు యువత నాయకులు, మైలపిల్లి అప్పన్న,పోతినకొండ,రాంపిళ్ళా సూరిబాబు, పెద్ద ఎత్తున తెలుగు మహిళ, అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిరాశ్రయ వృద్ధురాలకు చేయూతనందించిన జన సైనికులు

**కోడూరు జూన్ 9 (ఆంధ్రపత్రిక) :** కోడూరు మండలంలోని లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో గల నక్కవానిదారి గ్రామంలో గల నిరాశ్రయ వికలాంగ వృద్ధురాలు సొంత వారు ఎవరూ లేక ఎటువంటి ఆదరణ నోచుకోక ఇబ్బంది పడుతున్న నండూరి లక్ష్మికి కోడూరు మండలం జనసేన యువ నాయకుడు బచ్చు రాజా తనయుడు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నండూరి లక్ష్మికి నిత్యవసర సరుకులు, కూరగాయలు, బియ్యం, కొంత నగదు ఆమెకు అందించారు.

ఈ కార్యక్రమంలో నక్కవా నిదారి గ్రామం జనసేన పార్టీ నాయకులు కోట సుబ్బారావు, జన సైనికులు బడే చంద్రకాంత్, నంద్యాల సాయి, యాదల సాయికరణ్, మేడ లక్ష్మణ్, మల్లి రాధాకృష్ణ, రియాజ్, తేజ, ఈశ్వర్, కోట మణికంఠ, నరసింహ శెట్టి నంది, బొమ్మసేని గోపీచంద్, బడే జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ బైబిల్ క్విజ్ పోటీల్లో నలుగురికి మొదటి బహుమతి

**నూజివీడు జూన్ 9 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామానికి చెందిన కల్లేపల్లి రాజేష్ ఆన్లైన్ బైబిల్ క్విజ్ పోటీ ప్రతివారం నిర్వ హిస్తున్నారు. ప్రతిరోజు బైబిల్ నుంచి ఒక క్వశ్చన్ ఇవ్వాలని ఆసక్తి కలగటంతో, రాజేష్ తన వాట్సాప్ స్టేటస్ ద్వారా ప్రశ్నించడం జరుగుతుంది. వాట్సాప్ కాంటాక్ట్స్ ఉన్న వ్యక్తులు ఆన్సర్ చెప్పిన వాళ్ళకి మొదటి బహుమతిగా సీల్డ్ ఇవ్వటం జరుగు తున్నది. ఏలూరు నుంచి బొబ్బిలి.దుర్గాభవాని అనే అమ్మాయికి గత నాలుగు వారాలుగా మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా కల్లేపల్లి. శ్రావణి పర్వతాపురం గ్రామం తను కూడా రెండు వారాలు మొదటి స్థానం సాధించినట్లు రాజేష్ తెలిపారు. ఈ వారము బూరుగూడెం నుంచి మధుర వాణి సి.గుడిపాడు నుంచి సతీష్ మొదటి స్థానం సాధించారని వారి ఇండ్లకు వెళ్ళి బహుమ తులు అందించాలన్నారు. క్రైస్తవ మతాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మాత్రం కాదనీ, ఏ మతం చెప్పినా సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, అన్ని మతాలు మానవత్వాన్ని ప్రబోధించాయనీ రాజేష్ తెలిపారు.ఏ గ్రంథము చెప్పినా బైబిల్ గానీ, భగవద్గీత గాని , ఖురాన్ గాని, ఏ ఏ గ్రంథంలో అయినా ఈ లోకంలో మానవులు విధంగా జీవించాలో వివరించా యని, బైబిల్ శాంతి కరుణ ప్రేమ, కలిగి మానవుడు ఎలా జీవించాలో వివరించిందని అన్నారు. ప్రకృతి ధర్మాల గురించి, మంచి చెడులు గురించి, తెలియాలంటే, మత గ్రంథాలను తప్పక చదవాలని, మన పూర్వీకులు ఆచరించిన న్యాయ ధర్మాలు మంచి చెడులు కథల రూపంలో, ఉపమానాల రూపంలో మత గ్రంథాల్లో దొరుకుతాయని అన్నారు. మనుషులు చేసే మంచి పనులు గాని, చెడు పనులు గాని ఆ యొక్క గ్రంథాల నుంచి నేర్చుకుని జీవిస్తున్నారని ఆ యొక్క ఆజ్ఞలప్రకారంనడుస్తున్నారని ప్రతి ఒక్కళ్ళు మంచి మార్గంలో నడుస్తారని ఆశిస్తూ జీవిస్తారని ఈ లోకంలో ప్రతి ఒక్కరు మంచి పేర్లు సంపాదించు కోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బైబిల్ నుంచి రాజేష్ ఇస్తున్న ప్రశ్నలు యువతలో ఆలోచనలు రేకెత్తిస్తున్నాయని, ఆయన ప్రశ్నలకు యువత ఆకర్షితులవుతున్నట్లు పలువురు తెలిపారు.

## ప్రజాధనం నిరుపయోగం అవుతున్న గత పాలకులు పట్టించుకోక పోవడం శోచనీయం

**నూజివీడు జూన్ 9 (ఆంధ్రపత్రిక) :** ప్రజాధనం నిరుపయోగంగా మారిన ఇప్పటివరకు శాసన సభ్యులుగా పని చేస్తున్న వారికి కనీసం బాధ కలగకపోవడం శోచనయమని నూజివీడు శాసన సభ్యులు కొలుసు పార్థసారథి సతీమణి కొలుసు కమల లక్ష్మి అన్నారు. నూజివీడు ఇండోర్ స్టేడియంను ఆమె పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం నిర్మాణం కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో ప్రారంభం అయ్యిందని అనంతరం చంద్రబాబు పాలనలో 80% పూర్తి కాగా మిగిలిన 20% ఇండోర్ స్టేడియం పనులను పూర్తి చేయడంలో వైయస్ జగన్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించింది అన్నారు. ఇక్కడ ఉన్న శాసనసభ్యులు కూడా కనీసం ఇండోర్ స్టేడియం ను నిర్మాణం పూర్తి చేసి క్రీడాకారులకు అందిద్దామని ధ్యాస కూడా లేదన్నారు. ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తి అయితే పాలడుగు వెంకటరావు గారికి ఎక్కడ ఆ ఘనత దక్కుతుందో అని ఎమ్మెల్యే ప్రజాధనాన్ని నిరుపయోగం చేశారని ఫలితంగా కోట్లాది రూపాయల ప్రజాధనం నిరుపయోగంగా మారిందని క్రీడాకారుల ఇండోర్ స్టేడియం దశాబ్దాల కలను పార్థసారథి గారు నెరవేరుస్తారన్నారు. ఇండోర్ స్టేడియం పూర్తి అయ్యేందుకు అదనపు నిధులు మంజూరు చేయించి త్వరిత గతిన నిర్మాణం పూర్తి చేసేందుకు సారథి గారు కృషి చేస్తారని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదే సందర్భంలో ఇండోర్ స్టేడియంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పట్టణ సిఐ గారికి తెలియజేయడం, విద్యుత్ శాఖ అధికారులు సైతం లైటింగ్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.నూజివీడు పట్టణంలో నిరుపయోగంగా ఉన్న భవనాలను గుర్తించి వాటిని వినియోగంలోకి తీసుకోరావాలని కమల లక్ష్మి గారు కోరారు. ఇండోర్ స్టేడియం సమీపంలోని రైతు భవన్ ను పరిశీలించిన ఆమె ఉద్యానవన అధికారులు సంపాదిత భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో నిరుపయోగంగా ఉన్న భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా నూజివీడు పట్టణ క్రీడాకారులు ఇండోర్ స్టేడియం ను పూర్తిచేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా వార్డులలో పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పార్థసారథి సతీమణి కమల లక్ష్మి సూచించారు. పట్టణంలోని రెండవ వార్డ్ కొప్పుల వెల్లంపేటలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ వల్ల మురుగునీటి పారుదల లేక వార్డువాసులు ఇబ్బంది పడడంతో పాటు ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరగడం డ్రైనేజీ లపై సిమెంట్ దిమ్మలు దెబ్బ తినడం వంటి వాటిని పరిశీలించారు, తక్షణం సిమెంట్ దిమ్మలకు మరమ్మతులు చేపట్టాలని పారిశుద్ధ మెరుగుదల కు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మున్సిపల్ డీ. ఈ కి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



## నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలి

### బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల ఏపీడబ్ల్యూజే యూనియన్

**బంటుమిల్లి 09 జూన్ (ఆంధ్రపత్రిక) :** ఇటీవల కాలంలో కృత్తివెన్ను బంటుమిల్లి మండలాలకు నకిలీ విలేకరుల బెడద ఎక్కువైంది. కార్ల పైన బైకులు పైన ప్రెస్ సింబల్ అంటించుకుని దందాలకు పాల్పడుతున్నారు. అదే క్రమంలో ఆదివారం నాడు తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో రేషన్ బియ్యాన్ని తీసుకుని వెళ్లే లారీని, రెండు కార్లలో వచ్చిన ఏడుగురు నకిలీ విలేకరులు లారీ డ్రైవర్ ను బెదిరించి అతని వద్ద నుంచి పదివేల రూపాయలు తీసుకోవడం జరిగింది.

ఈ సమయంలో బంటుమిల్లి ప్రాంతానికి చెందిన ఒక విలేకరి ఫోటోతో ఉన్న ఫోన్ నెంబర్ కు అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. ఈ విషయమై రోజురోజుకు నకిలీ విలేకరుల బెడద ఎక్కువ అవుతున్న దృశ్య బంటుమిల్లి పోలీస్ స్టేషన్లో ఏపీడబ్ల్యూజే యూనియన్ తరపున ఆ నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు జరిగింది

## అశేష సంఖ్యలో కొండలమ్మ అమ్మవారిని దర్శించిన భక్తులు



**వేమవరం (గుడ్లవల్లేరు మండలం) జూన్ 9 (ఆంధ్రపత్రిక) :** వేమవరం లో వేంచేసియున్న కొండలమ్మ అమ్మ వారి దేవాలయాన్ని ఆదివారం దాదాపు 23 వేల మంది భక్తులు దర్శించుకొని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించారు. విశేష సంఖ్యలో మహిళలు హాజరయి నైవేద్యాలు సమర్పించారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవస్థాన ఈవో కానూరి సురేష్ బాబు భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగ కుండా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## టిడిపి నాయకులు యనమల, చినరాజప్పలకు ఘన సత్కారం



**విజయవాడ పశ్చిమ, జూన్ 9, (ఆంధ్రపత్రిక) :** ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గమ్మ వారి దర్శనానికి విచ్చేసిన మాజీ స్పీకర్ యనమల రామ కృష్ణుడు, మాజీ హోంమంత్రి నిమ్మకాయల చిన రాజప్పలను తెలుగుదేశం రాష్ట్ర నాయకులు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నాగుల్ మీరా ఘనంగా సత్కరించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో చంద్రబాబు మళ్లీ ముఖ్య మంత్రి కావడంతో రాష్ట్ర ప్రజలలో సంతోషం నెలకొందని ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు దేశం యువనాయకులు కాంద్రేగుల రవీంద్ర, 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ, తెలుగుదేశం నగర నాయకులు మైలవరపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ, జూన్ 9, (ఆంధ్రపత్రిక) :** పద్మ విభూషణ్, ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి దేశానికి, రాష్ట్రానికి తీరని లోటని తెలుగుదేశం 42వ డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ నివాళులర్పించారు. ఆదివారం 42వ డివిజన్ టిడిపి అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ ఆధ్వ ర్యంలో రామోజీకి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శివాజీ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల పక్షాన జీవితాంతం వరకు రామోజీరావు నిలబడ్డారని కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో రా మోజీరావు పాత్ర ఎనలేని అన్నారు. పత్రికా రంగంలో ఆయన కృషి ఎంతో గొప్పదని నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ ప్రధాన కార్యదర్శి పెద్ది సతీష్, టిఎన్టిసి పశ్చిమ నియోజ కవర్గం అధ్యక్షులు హనుమంతరావు ,జిల్లా రజక సంఘ అధ్యక్షులు ముదిగొండ శివ,పార్లమెంటు కార్యానిర్వాహక కార్యదర్శి మొవ్వ విజయ, సీనియర్ నాయకులు కామా దేవరాజు, జిల్లా మైనార్టీ నాయకులు రెహమాన్ ,ఉంగరాల సత్యనారాయణ, గజపతి, సుబ్రహ్మణ్యేశ్వరావు, కేశన రమేష్, సీతచంద్రశేఖర్, నజ్జు, ఆలీ, సల్మాన్, జస్వంత్, కరుణ కుమార్, జయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూబొమ్మ సెంటర్‌లో ఘనంగా కూటమి విజయోత్సవ సంబరం



**విజయవాడ పశ్చిమ, జూన్ 9, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి విజయం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ జిల్లా బీసీ కార్యదర్శి ఈది నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ వన్‌టౌన్ నెహ్రూబొమ్మ సెంటర్ నందు విజయోత్సవ సంబరం నిర్వహించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) అఖండ విజయాన్ని హర్షిస్తూ కేక్ కటింగ్, బాణాసంచా,డీజే నిర్వహించి ఘనంగా సంబరాలు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంఎస్ బేగ్ హాజరై కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతు జగన్‌రెడ్డి పాలనలో ఇబ్బందులు పడ్డ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు సీఎం కావడం పట్ల సంతోషంగా వున్నారని అన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపులో జిల్లా బీసీ నాయకుల పాత్ర ఎంతో వుందని, గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో అద్భుతంగా బీసీ నాయకులు ఈది నాగేశ్వరావు, ఇతర బీసీ నాయకులు అద్భుతంగా పనిచేశారని ప్రశంసించారు. ఎన్టీఆర్ జిల్లా బీసీ కార్యదర్శి ఈది నాగేశ్వరావు మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పశ్చిమలో యలమంచిలి ఓడిపోతారని వైసీపీ పేటీఎం బ్యాచ్ దుష్ప్రచారం చేసిందని, అయితే ఎంఎస్ బేగ్ కూటమి అభ్యర్థుల విజయం కోసం పోరాడి అఖండ విజయం సాధించడానికి కృషిచేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధికార ప్రతినిధి బెవర సుధాకర్, జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి బూర కనకారావు,సీనియర్ నాయకులు,వడిపిన రాము,ఎర్రరెడ్డి,పీతల కనకారావు,పోతిన ధర్మారావు, పక్కుర్తి దుర్గారావు,గాబు నూకరాజు,ఎస్.కె. గౌస్, సారెపల్లి దుర్గారావు, వడిపిన రాము, పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భానుప్రకాష్,డివిజన్ అధ్యక్షులు సందక సురేష్, దేవరకొండ చక్రవర్తి, డివిజన్ తెలుగు యువత నాయకులు, మైలపిల్లిఅప్పన్న, పోతినకొండ, రాంపిళ్ళా సూరిబాబు,పెద్ద ఎత్తున అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శానిటరీ వర్కర్స్, ముఠా యూనియన్‌కు బిర్యానీ ప్యాకెట్స్, టవల్స్ అందజేత



**ఆగిరిపల్లి జూన్ 9 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లిలోని వైశ్య ప్రముఖులైన స్వర్గీయ రామకృష్ణ జగన్ మోహన్‌రావు జయంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు యడూరు ప్రణీత్ (ఆగిరిపల్లి పంచాయితీ 7వ వార్డు మెబర్), మనుమడు షణ్ముఖ వీరాజ్ కృష్ణ ఆగిరిపల్లి లోని పంచాయతీ సిబ్బంది ,శానిటరీ వర్కర్స్ మరియు ముఠా యూనియన్ కు (షుమారు 100 నందికి) బిర్యాని ప్యాకెట్లు, టవల్స్ వితరణగా అందజేశారు. గతంలో ఆగిరిపల్లి లోని హోమియో వైద్యశాల లో యోగా శిక్షణకు షుమారు 75 వేల రూపాయల విలువచేసే షెడ్డును నిర్మించారు, హోమియో వైద్యశాల అభివృద్ధి చెందుటకు ఎంతో సహకరించారు, ఆగిరిపల్లిలో రుద్ర భూమిని షుమారు 2 లక్షల రూపాయలతొ అభివృద్ధి చేశారు. దీనిపై ఆగిరిపల్లి లోని ప్రముఖులు స్పందిస్తూ ఆగిరిపల్లి గ్రామానికి నిస్వార్ధంగా ఇన్ని మంచి పనులు చేస్తున్న ప్రణీత్ ను అభినందించారు

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి

# పటిష్ట ఏర్పాట్లు..!

### సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్



**గన్నవరం జూన్ 09 (ఆంధ్రపత్రిక) :** ఈ నెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, కార్యక్రమ ప్రత్యేక అధికారులు ప్రద్యుమ్న, బాబు ఏ, వీర పాండ్యన్, వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్, రాష్ట్ర అదనపు డీజీపి బాగ్చి, ఐ.జీ.లు రాజశేఖర్ బాబు, అశోక్ కుమార్, పోలీస్ కమిషనర్ రామకృష్ణ, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీం అస్మిలతో కలిసి గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని ఐటీ పార్కు మేధా టవర్స్ సమీపంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత వారు మేధా టవర్స్ సమీపంలో ఎంపిక చేసిన సభాస్థలి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు విచ్చేయనున్నారన్నారని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ప్రధాన సభాస్థలి వెనుక భాగంలోని గుంటలను పూడ్చి వీఐపీలు వచ్చేందుకు వీలుగా చదును చేసే పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. వేదిక వద్ద, బారికేడింగ్, బ్లాక్‌ల విభజన, వంటి ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమం వీక్షించేందుకు వీలుగా సభ ప్రాంగణంతో పాటు వెలుపల ఎంపిక చేసిన ప్రదేశాలలో ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆయన ఆ రోజు కార్యక్రమానికి విచ్చేయు ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రులు, రాజకీయ ప్రముఖులు, సాధారణ పౌరులకు వివిధ ప్రదేశాలలో ఎంపిక చేసిన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. గన్నవరం జాతీయ రహదారి పక్కన గల పెట్రోల్ బంక్, ఎన్టీఆర్ ప్రభుత్వ పశు వైద్య కళాశాల, కేసరపల్లి ముస్తాబాద్ రోడ్డు సమీపంలో రెండు చోట్ల పార్కింగ్ స్థలాలు, ఎలిట్ విస్టాస్, మేధా టవర్స్, ఇతర లేఔట్లలో ఎంపిక చేసిన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాల నుండి ప్రధాన సభకు చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారులను నిర్మించి, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ క్రమంలో ఎలీట్ విస్టాస్ లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, న్యాయమూర్తులు తదితర ప్రముఖులకు పార్కింగ్ స్థలాన్ని వారు ఎంపిక చేశారు. అక్కడ నుండి వారు సభాస్థలికి చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారిని ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా ప్రత్యేకమైన వస్త్రాలతో సుందరీకరించాలన్నారు. ప్రధానమంత్రి, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధాన సభ వేదిక వద్దకు చేరుకునేందుకు వీలుగా ప్రత్యేకంగా బారికేడ్ ఏర్పాటు చేయాలని, అప్రోచ్ రహదారిని సక్రమంగా నిర్మించాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ అప్పగించిన పనులను పూర్తిచేయాలని, నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఈ పర్యటనలో కృష్ణా, గుంటూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు గీతాంజలి శర్మ, జి రాజ కుమారి, విజయవాడ, రాజమండ్రి మునిసిపల్ కమిషనర్లు స్వప్నిల్ దినకర్, దినేష్ కుమార్, డిఐజి గోపీనాథ్ జెట్టి, విజయవాడ డిసిపి అధిరాజ్ ఎస్. రానా, గుడివాడ ఆర్డిఓ పి పద్మావతి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమావేశం



**ఆగిరిపల్లి,జూన్ 9 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–2004 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమావేశం జరిగింది. ముందుగా మరణించిన తోటి స్నేహితులను స్మరిస్తూ 5 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ విద్య నేర్పిన (హెచ్ ఎం ప్రసాద్, రామారావు, రామకృష్ణ, రాధాకృష్ణ, శ్రీనివాసరావు, బాబురావు, మహిళా ఉపాధ్యాయురాళ్లు నాగవేణి, కమల కుమారి, శశికళ, నరసమ్మ, లత,) గురువులకు పాద పూజా కార్యక్రమములు పూర్తిచేసి సన్మానించారు. తరువాత మిత్రులందరు విందు వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. సహ విద్యార్థులైన కార్తీక్, సందీప్, నవీన్, అప్పాజీ, భవిత, లక్ష్మి, రమ్య వీరు ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసేందుకు కృషి చేశారని సహవిద్యార్థి నేరుసు రాజేష్ తెలిపారు.

## శారీరక రుగ్మతలకు ఎంతో ఉపశమనం ఇచ్చే

# ఫిజియోథెరపీ

### ఫిజియోథెరపిస్ట్ డా.బి.రాజేష్



**గుంటూరు : జూన్ 09 (ఆంధ్రపత్రిక) :** నేటి ఆధునిక వైద్య రంగంలో అనేక శారీరక రుగ్మతలకు ఫిజియోథెరపీ వైద్య విధానం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ,ఎన్నారై ఫిజియోథెరపీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజేష్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక 2/1బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో ఎస్. హెచ్.ఓ.హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నెలనెలారెండో ఆదివారం నిర్వహించే స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డాక్టర్ టి సేవకుమార్ సారధ్య వహించారు. డాక్టర్ రాజేష్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ నేటి వైద్య రంగంలో ఫిజియోథెరపీ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గతంలో వైద్యులే స్థూలంగా ఫిజియోథెరపీ చేసే విధానాల గురించి చెప్పే వారిని ఇప్పుడు ఫిజియోథెరపీ అనేక ప్రత్యేక వైద్య విభాగాలుగా అభివృద్ధి చెందిందని, నడుము నొప్పి, కండరాల నొప్పి, మెడ నొప్పి వంటి శారీర రుగ్మతలతో పాటు పక్షవాతం, బెల్స్ పాలసీ వంటి నరాల వ్యాధుల చికిత్సలో ఫిజియోథెరపీ ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నేడు ఫిజియోథెరపీ వైద్య విధానంలో మళ్ళీ ఎన్నో స్పెషలైజేషన్లు వచ్చాయన్నారు. అనేక ఆధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. గర్భస్థ శిశువు పరిణితి లోపాలతో పుట్టిన నవజాత శిశువులలోను, వృద్ధులలో ఫ్రిజియోథెరపీ మంచి ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. ఎముకలు, కీళ్లు విరిగిన వారిలో శస్త్ర చికిత్స అనంతరం వాటిని సరి చేయడం ఫిజియోథెరపీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రజలు ఫిజియోథెరపీ పై శాస్త్రీయ అవగాహన ఏర్పరచుకొని శారీరక రుగ్మతలను నిరోధించాలన్నారు.

సభాధ్యక్షులు డాక్టర్ టి సేవ కుమార్ మాట్లాడుతూ అనేక రకాల ఎముకలు, కీళ్లు, కండరాల సమస్యలకు ఫిజియోథెరపీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫిజియో థెరపీ ప్రయోజనాలను ప్రజలు తెలుసుకొని ఆరోగ్య పరిరక్షణకు వినియోగించుకోవాలన్నారు. సభ లో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి .ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ప్రజల్ని ముందు జాగ్రత్తలతో జాగరుకుల్ని చేయడమే ఈ వైద్య శిబిరాల లక్ష్యమన్నారు .కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి. నిర్మల రాణి ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ కాళ్లు కార్యదర్శి వి సుబ్రహ్మణ్యం, సభ్యులు గురవారెడ్డి, మేకల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో ఆటో ఢీ ఇద్దరు మృతి

**నూజివీడు జూన్ 09 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా నూజివీడు నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామం వద్ద ఆటోని ఢీకొన్న బోలేరో.ఇద్దరు మృతి నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మచిలీపట్టణం దగ్గర చిన్నాపురం గ్రామానికి చెందిన వారిగా గుర్తింపు.నూజివీడులో బంధువుల ఇంటి దగ్గర అన్నప్రాసన ఫంక్షన్ చూసుకుని తిరిగి వెళుతుండగా చోటు చేసుకున్న ఘటన.బొందిలి సునీత భాయ్ (45)సి సాయి సింగ్ 6 నెల బాబు మృతి చెందినట్లుగా గుర్తింపు.

### గుఱ్రాల బ్రదర్స్ - సిస్టర్స్

## 5 లక్షలు విరాళం



**బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం జూన్ 09 (ఆంధ్రపత్రిక) :**నల్లమోతువారిపాలెం గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ పెద్దింటమ్మ తల్లికి గుఱ్రాల బ్రదర్స్ – సిస్టర్స్ సుమారుగా 5 లక్షల విలువ గల వెండి కౌశము బహుకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం జరుతుందని గ్రామ పెద్దలు తెలిపారు

### నల్లమోతువారిపాలెంలో జనసేన పార్టీ శ్రేణులు సంబరాలు



**బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం జూన్ 09 (ఆంధ్రపత్రిక) :** భారీ సీట్లతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా నల్లమోతువారిపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు గరి గంటి శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో నేడు కర్ల పాలెం మండలం లోని నల్లమోతువారిపాలెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పెద్దింటమ్మ తల్లికి 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న నల్లమోతు వారిపాలెం జనసేన పార్టీ శ్రేణులు గరిగంటి శ్రీనివాసులు,తాండ్ర రాధాకృ ష్ణ, సాయిన రాంబాబు, గుఱ్రాల వెంకట రామారావు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ,ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర బాబు, టీడీపీ బూత్ ఇన్చార్జి మాడా శ్రీనివాసరావు, కుంటా రత్నబాబు, సూరినేని మురళీకృష్ణ మరియు జనసేన, తెలుగుదేశం పార్టీల శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పవన్ కల్యాణ్ త్యాగాల ఫలమే

# కూటమి ఘన విజయం

ఎన్నికల ప్రక్రియలో జనసైనికుల పోరాటం స్ఫూర్తి దాయకం

కూటమి విజయం సాధించునందుకు మొక్కు తీర్చుకున్న జనసైనికులు



**గుంటూరు : జూన్ 09 (ఆంధ్రపత్రిక) :** ప్రజలు ఎంతో నమ్మకంతో , విశ్వాసంతో కూటమికి అధికారాన్ని కట్టబెట్టారని, పారదర్శకత, జవాబుదారీ పాలనే లక్ష్యంగా కూటమి పాలన కొనసాగుతుందని జనసేన పార్టీ నాయకులు సందెపూడి శివాజీ, సందెపూడి శివసాయి కాంత్, సందెపూడి వెంకటేష్, ఎం వెంకటకృష్ణ అన్నారు. కూటమి విజయం సాధించిన నేపథ్యంలో జనసైనికుడు సందెపూడి శివాజీ, ఆధ్వర్యంలో స్థానిక కంతేరు అడ్డరోడ్ లో ఉన్న పంచముఖ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. కొత్త ప్రభుత్వంలో ప్రజలకు అంతా శుభం జరగాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఐదేళ్లుగా రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని అందరం కలిసి పునర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అరాచకమైన, దుర్మార్గమైన, దాష్టీకమైన వైసీపీ వైరస్ అవశేషాలు కూడా రాష్ట్రంలో ఉండకూడదన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నారని ఆ దిశగా పరిపాలన కొనసాగుతుందన్నారు. మోదీ, బాబు, పవన్‌ల నాయకత్వం దేశ రాజకీయాలకు చారిత్రక అవసరమన్నారు. సమాజంలో అన్యాయాలకు, నిరాదరణకు గురవుతూ దిక్కుతోచని స్థితిలో దేవుడి మీదే భారం వేసి బ్రతుకును వెళ్లదీస్తున్న ఎంతోమంది పీడిత, తాడిత ప్రజలకు జనసేనాని పవన్ కల్యాణ్ అండగా నిలిచారని పవన్ కల్యాణ్ అభినవ వివేకానందుడని గొప్ప ప్రజా పోరాట యోధుదంటూ ఆయన కొనియాడారు. నిరంతరం రాష్ట్రం గురించి, ప్రజల గురించి ఆలోచిస్తుంటారని ఆయన తపనంతా ఈ దేశం గురించేనని కొనియాడారు. పవన్ కల్యాణ్ ఏంచేసినా రాష్ట్రం కోసమేనని ప్రజలు విశ్వసించారని అందుకే చారిత్రాత్మక గెలుపుని కూటమికి అందించారన్నారు. రాష్ట్రం నుంచి వైసీపీని తరిమేయాలంటూ పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపునందుకొని జనసైనికులు కసిగా పనిచేసారన్నారు. చంద్రబాబు ముందుచూపు, పవన్ కల్యాణ్ త్యాగాల ఫలమే కూటమి భారీ విజయమంటూ వ్యాఖ్యానించారు. వైసీపీ అరాచకత్వంతో ఐదేళ్లుగా రాష్ట్రం విలవిలాడిందన్నారు. ఈ నేపథ్యంలో మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు త్రిమూర్తుల అవతారమెత్తి రాష్ట్రాన్ని కాపాడారన్నారు. వైసీపీ ఓటమితో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.

## దివ్యాంగుల అభివృద్ధిలో సమర్థన దివ్యాంగుల సంస్థ

# సహకారం అభినందనీయం

### రాష్ట్రస్థాయి విజువల్లి ఛాలెంజ్డ్ చెస్ ఛాంపియన్షిప్ బహుమతి ప్రధానోత్సవంలో పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి



**గుంటూరు : జూన్ 09 (ఆంధ్రపత్రిక) :** చెస్ అసోసియేషన్ ఫర్ విజువల్లి ఛాలెంజ్డ్ ఆంధ్రప్రదేశ్ ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ఫర్ ది బ్లైండ్ వారి ఆధ్వర్యంలో గుంటూరు సమర్ధన దివ్యాంగుల సమస్త వారి సహకారంతో గుంటూరు హిందూ ఫార్మసీ కాలేజ్ నందు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఆదివారం జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి, రామసేతు పెయింట్స్ అండ్ హార్డ్ వేర్ అధినేత పి సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్రెటరీ సిహెచ్ కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ఎంపిక పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుండి 21 మంది క్రీడాకారులను తెలంగాణ నుండి పది మంది క్రీడాకారులను ఎంపిక చేసి త్వరలో ఆగస్టులో జరగనున్న సౌత్ జోన్ టోర్నమెంటుకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యంగా టోర్నమెంట్ జరగటానికి సహకారాన్ని అందించిన హిందూ ఫార్మసీ కాలేజ్ మరియు సమర్ధనా దివ్యాంగుల సంస్థ డాక్టర్ పరమహంసకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా దివ్యాంగులకు సంబంధించి అన్ని రకాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రత్యేకంగా ట్రస్ట్ ను ఏర్పాటు చేసి దివ్యాంగుల ఆ పక్షాన నిలబడిన సమర్ధన దివ్యాంగుల సంస్థ సహకారం మరువలేనిదని అన్నారు. ముఖ్య అతిథి గల్లా మాధవి మాట్లాడుతూ జీవితంలో అన్ని సక్రమంగా ఉండి క్రమశిక్షణ లేకుండా జీవించే వారి కన్నా దేవుడు తమ జీవితంలో కొంత లోపాన్ని పెట్టినా కూడా క్రమశిక్షణతో పాటు తాము పూర్తిస్థాయి విజయాన్ని సాధించాలని విశ్వాసంతో చెస్ ఆడుతున్న వారిని చూడటం చాలా ఆశ్చర్యం కలిగించిందని ముఖ్యంగా ఇటువంటి వారు జీవితంలో అత్యంత తెలివి కలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అదేవిధంగా సమర్ధన దివ్యాంగుల సంస్థ ద్వారా దివ్యాంగులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి యొక్క ఎదుగుదలకు తోడ్పాటు అందించడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పన కూడా కృషి చేస్తున్న సమర్ధన దివ్యాంగుల సంస్థ సేవలను గల్లా మాధవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సమర్ధన దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ పరమహంస, రామసేతు పెయింట్స్ అధినేత పి సుధాకర్, చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ వెంకట్ రెడ్డి, ట్రెజరర్ ఎం ప్రసన్నకుమార్, ఆర్బిటర్ గా గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

### వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు

# కూటమికి మెండుగా ఉండాలి

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటూ ప్రత్యేక పూజలు

గుంటూరు రామాలయం నుంచి అనంతారం వెంకటేశ్వరస్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేసిన కూటమి నేతలు




**గుంటూరు, 09 (ఆంధ్రపత్రిక) :** ప్రజల ఆశీస్సులతో చారిత్రాత్మక విజయాన్ని అందుకొని పరిపాలనా పగ్గాలు చేపడుతున్న కూటమి నేతలకు వెంకటేశ్వస్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లుగా సాగుతున్న వైసీపీ రాక్షల పాలనను అంతమొందించి, కూటమి అధికారంలోకి రావాలనీ, ఎంపీగా పెమ్మసాని, ఎమ్మెల్యేగా గల్లా మాధవి విజయం సాధించాలని మొక్కుకున్న కూటమి నేతలు ఆదివారం ఆ మొక్కుని తీర్చుకున్నారు. రామాలయం టూ గోవిందాలయం పేరుతో సంపత్ నగర్ రామచంద్రా పురం నుంచి పాదయాత్రగా అనంతారం వేంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు కూటమి నేతలు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ కూటమి విజయం వెనుక దైవానుగ్రహం కూడా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలే కాకుండా దేశ విదేశాల్లోని తెలుగు ప్రజలందరూ రాష్ట్రానికి పట్టిన వైసీపీ పీడ విరగడవ్వాలని పెద్దఎత్తున పూజలు చేశారన్నారు. పాదయాత్రలో పాల్గొన్న కూటమి నేతలు కొలసాని బాలకృష్ణ తన్నీరు కృష్ణ, వీరయ్య, సాంబశివరావు, నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు. పాదయాత్రలో పెద్ద నాగరాజు, సాంబశివరావు,గల్లా జానకీరామ్ ఆవుల సాంబశివరావు, హుస్సేన్,బాలాజీ, సాధిక్, బద్రి నారాయణ,ఉదయ్, రామినేడి శ్రీను, కోటి సిద్దుల, లింగిశెట్టి సాయి, సాయి,మణికంఠ రెడ్డి, శ్రీకాంత్, కిషోర్, రామకృష్ణ, గోపి, భవానిశివారెడ్డి సుబ్రహ్మణ్య కోటి, బాబులు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ఎన్టీఆర్‌ని టచ్ చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు




## బ్రాహ్మణ చైతన్య వేదికం ఎన్టీఆర్ స్టేడియం పేరు మార్పు శిలాఫలకాల కూల్చివేత ఎన్టీఆర్ జిమ్‌గా నామకరణం




**గుంటూరు : జూన్ 09 (ఆంధ్రప్రత్రిక)** ఎవరైనా అన్న ఎన్టీఆర్ నీ టచ్ చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి ఉంటుందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ హెచ్చరించారు. నగరం నడిబొడ్డున అన్న నందమూరి తారక రామారావు పేరుతో ఎన్ టి ఆర్ స్టేడియం గా ఏర్పాటై ప్రతి రోజూ ఎంతో మందికి నడక, వ్యాయామంతో ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ నగర వాసుల దినచర్యలో భాగమైన ఎన్ టీ ఆర్ స్టేడియం పేరు మార్చాలని వైసీపీ సైకోలు చేసిన కుట్రలను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ చైతన్య వేదిక న్యాయ పోరాటం ద్వారా సమర్థవంతంగా తిప్పికొట్టడం జరిగింది. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎన్టీఆర్ స్టేడియంలో ఉన్న వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు మధ్య దొడ్డిదారిన నిబంధనలకు విరుద్ధంగా గుట్టుగా వైఛీపీ మూకలు ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం జరిగింది. శిలాఫలకాల తొలగింపు కార్యక్రమంలో స్థానిక వాకింగ్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఆ తర్వాత ఆ నూతన భవనానికి ఎన్టీఆర్ జిమ్ గా నామకరణం చేసి ఎన్టీఆర్ జిమ్ అనే పెద్ద అక్షరాలతో బిల్డింగ్ బయట బోర్డు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న ఎన్టీఆర్ స్టేడియం లో నూతన భవనానికి వైయస్సార్ జిమ్ మరియు వైయస్సార్ స్టేడియంగా పేరు మార్చేందుకు కుట్ర పన్నడం దుర్మార్గ చర్య అన్నారు. ఇందుకోసం ఒక నూతన భవనం నిర్మాణం చేపట్టారు. దీనిపైన వారి కుట్రను పసి గట్టిన బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయడం జరిగింది. నిర్మాణం ఆపకుండా మున్సిపల్ అధికారులు వైసిపి ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై అక్రమ నిర్మాణం చేపట్టడం జరిగింది. హైకోర్టులో పిల్ పెండింగ్ లో ఉండగా ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల కోడ్ ఉందనే కనీస విజ్ఞత, భయం లేకుండా రాష్ట్ర మాజీ మంత్రి విడుదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్ నాయుడు, టీడీపీ ఓట్లతో గెలిచిన పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి, మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరి తదితర వైసిపి నేతల పేర్లతో శిలాఫలకాలు ప్రారంభించేసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారు. వీరి పైన ఎన్నికల కమిషన్ నేటి వరకు చర్యలు తీసుకోలేదు. జగన్ రాక్షస పాలనలో గుంటూరు నగరంలో అరాచకాలకు ఇది ఒక పరాకాష్ట అని, టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఈ స్టేడియాన్ని కౌన్సిల్లో తీర్మానం చేసి ఎన్టీఆర్ స్టేడియంగా పేరు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అయితే విజయవాడ నగరంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరుని తొలగించి వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా ఇదే జగన్ ప్రభుత్వం మార్పు చేసిందని, అలానే గుంటూరులో ఎన్టీఆర్ స్టేడియం ను వైయస్సార్ స్టేడియం గా పేరు మార్చే%శీ%దుకోసం కుట్రపన్ని మున్సిపల్ అధికారులు, వైసీపీ ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై ఈ అరాచకానికి పాల్పడ్డారన్నారు. దీనిపైన తాను హైకోర్టులో పిల్ వేయగా వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాపై ఒత్తిడి తెచ్చి బెదిరింపులకు పాల్పడ్డారు. అయినప్పటికీ వైసిపి వారి బెదిరింపులకు ఎక్కడా తల వొగ్గకుండా కోర్టులో ఈ కేసు కొనసాగించామని తెలిపారు. ఎన్నికల నియమాలకు విరుద్ధంగా శిలాఫలకాలని ప్రారంభిస్తే బ్రాహ్మణ చైతన్య వేదిక చూస్తూ ఊరుకోదన్నారు. ఎన్టీఆర్ అభిమానులు, వాకింగ్ ట్రాక్ సభ్యులు కలిసి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. కార్పొరేషన్ లో 49 లక్షల రూపాయలు ఈ భవన నిర్మాణానికి కేటాయింపులు చేస్తే, మున్సిపల్ రికార్డ్స్ లో ఎక్కువ నిధులు కేటాయించినట్లుగా చూపబడిందన్నారు. కాబట్టి దీనిలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కుమ్మక్కై లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని కాజేసి దుర్వినియోగం చేశారని, దీనిపైన తక్షణమే ఆడిట్ చేపించి ప్రభుత్వ విచారణ చేసి ఆ డబ్బును మరలా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కి తెచ్చే విధంగా చంద్రబాబు నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. బ్రాహ్మణ చైతన్య వేదిక అనేది ఒక బ్రాహ్మణ కులం కోసం మాత్రమే పనిచేసేది కాదని, అన్ని సామాజిక వర్గాలు, మత వర్గాలు, ముఖ్యంగా టీడీపీ కోసం, ప్రజా సమస్యల పైన బ్రాహ్మణ చైతన్య వేదిక పోరాడుతుఃదన్నారు. ఎప్పుడూ వారికి అండగా ఉంటుందని, దానిలో భాగంగానే ఈ రోజున వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు గుంటూరు నగరంలో ప్రయత్నం చేస్తే దాన్ని బ్రాహ్మణ చైతన్య వేదిక తీవ్రంగా అడ్డుకుందని శ్రీధర్ తెలియజేశారు.

ఎన్టీఆర్ పట్ల ఎవరు అవమానకరంగా ప్రవర్తించినా, పరిణామాలు ఇలానే తీవ్రంగానే ఉంటాయని శ్రీధర్ హెచ్చరించారు. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి దురహంకారానికి ఇది నిదర్శనం ఆయనకు ప్రజలు ఎన్నుకున్నది కట్టడాలు కూల్చేయడానికి పేర్లు మార్చడానికేనా అని సాయి ప్రశ్నించారు. నరసరావుపేటలో కూడా జగన్ ప్రభుత్వంలో డాక్టర్ కోడెలకు క్రీడా ప్రాంగణాన్ని పేరు మార్చి వైయస్సార్ పేరు పెట్టారని నిన్నటి రోజున అక్కడ స్థానికులు పార్టీ వారు కలసి వైఎస్ఆర్ పేరుని తీసివేసి కోడెల పేరు పెట్టడం జరిగిందని, ఎప్పటికైనా సరే వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని ప్రజా సేవ చేయాలని లేని పక్షంలో ఇప్పుడున్న 11 సీట్లు కూడా పోయి సున్నా సీట్లు వచ్చే పరిస్థితి ఉందని సాయి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, మాజీ తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కొమ్మినేని సాంబశివరావు, సవరం రోహిత్, షేక్ ఖాదర్ బుడే, షేక్ జిలాని, షేక్ బాజీ, తెలగతోటి సుధీర్, జొన్నలగడ్డ ఉదయభాను, కొనకళ్ళ సత్యం, వలివేటి కృష్ణ, బెల్లంకొండ జయచంద్ర, బ్రాహ్మణ సంఘ నాయకులు కొప్పర్తి సీతారమేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఎండపల్లి శబరి, వంగవీటి చైతన్య, చిలుమూరు ఫణి, నందివెలుగు చందు, మరియు కనపర్తి శ్రీనివాసరావు, నూతలపాటి గోపి తెలుగు యువత నరేష్ గుత్తికొండ శ్రీనివాస్, మరియు ఎన్టీఆర్ వాకింగ్ ట్రాక్ సభ్యులు ఎన్టీఆర్ అభిమానులు వందలాదిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండలు లేసి పురోహితులు పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభం నుండి చివరి వరకు తప్పెట్లు, తీన్మార్లతో బృందావన్ గార్డెన్ సెంటర్ ను మోత పుట్టించారు.

---

### ప్రధాని మోడీ మూడోసారి ప్రమాణస్వీకారం సందర్భంగా

## 306 కొబ్బరికాయలు కొట్టిన భాజపా నేతలు

**వి.కోట జూన్ 09 (ఆంధ్రప్రత్రిక) :** జూన్ 4న విడుదలైన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో భాగంగా ఘనవిజయం సాధించి ప్రభుత్వం ఏర్పర్చడానికి కావాల్సిన మ్యాజిక్ నంబర్‌ను దాటి 303 ఎంపీ స్థానాలతో భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవడం మనకు తెలిసిందే. ఆదివారం సాయంత్రం నరేంద్ర దామోదర్ దాస్ మోడీ ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణస్వీకార శుభకార్యాన్ని పురస్కరించుకుని వి.కోట శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక భాజపా రాష్ట్ర, జిల్లా నాయకులు 306 కొబ్బరికాయలను కొట్టి తమ మొక్కుతీర్చుకున్నారు.





ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైందల రామచంద్రుడు మాట్లాడుతూ నరేంద్రమోడీ భారతదేశ కీర్తి ప్రతిష్టలను గగనవీధుల్లో పలురంగాల్లో రెపరెపలాడించి, ప్రపంచం మెచ్చిన రాజనితిజ్ఞుడని కొనియాడారు. శివకుమార్ మాట్లాడుతూ మరోసారి మోడీ ప్రభు త్వం మరిన్ని సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగాలని ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా సరైన గాడిలో పెట్టి ఉపాధి అవకాశాలను మెరుగుపరచి అభివృద్ధి చేస్తాడని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు గోపీనాథ్, కృష్ణ, శశి లతోపాటు భజరంగ్ దళ్,ఆరెస్సెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

---

### బాపట్లలో బిజెపి నాయకులు

## సంబరాలు




**బాపట్ల జూన్ 09 (ఆంధ్రప్రత్రిక) :** కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాన మంత్రిగా 3వ సారి పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బాపట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక భావ నారాయణ స్వామి దేవస్థానం వద్ద పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ భారీ ఎత్తున బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఏర్పడే ఎన్డీయే ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతారని ఆశాభావం వ్యక్తంచేశారు. అలానే రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి అజెండా తో అటు కేంద్రం లోనూ, రాష్ట్రం లోనూ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబూ నాగేంద్ర, యువ మోర్చా అధ్యక్షుడు నాళం నరేష్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు, బూర్లె రత్తయ్య, కామరాజు గడ్డ శ్రీనివాస్, నాళం నరేష్, బూర్లె శ్రీనివాస్, బాల నారాయణ, నరాలశెట్టి శ్రీనివాస్, నటరాజన్, కోట్రా రామకృష్ణ, కాశీ మరియు పార్టీ నేతలు పాల్గొన్నారు.

---

## ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలమును కలిసిన జనసేన పార్టీ ఉప సర్పంచ్, తిరుమల హరినాథ్



**ఐరాల జూన్ 9 (ఆంధ్రప్రత్రిక) :** చిత్తూరు జిల్లా ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ జనసేన పార్టీ వైస్ సర్పంచ్ మరియు సీనియర్ నాయకులు తిరుమల హరినాథ్ మాట్లాడుతూ కోనేటి ఆదిమూలం రెండవసారి ఎంఎల్ఏ గా గెలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, ఆదిమూలం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు .కాబట్టి ఎంఎల్ఏ గా గెలిచారని మరియు సత్యవేడు నియోజకవర్గం ఎంఎల్ఏ గా గెలవడం ఆ నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని అన్నారు. మరియు ఆయన ప్రజల్లో కలిసిపోవడంలో ఆయనకు ఆయన సాటి అని అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఆయన ముందుంటారు అని అన్నారు తిరుమల హరినాథ్ అన్నారు.

---

## అందరికీ అందుబాటులో ఉంటా!







**ప్రత్తిపాడు. జూన్ 09 (ఆంధ్రప్రత్రిక) :** ప్రతిపాడు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కూటమిఅభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన ఒరుపుల సత్య ప్రభలు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు జనసేన బిజెపి కార్యకర్తలు ఆమె పార్టీ కార్యాలయం లో కలిసి గత నాలుగు రోజులుగా అభినందిస్తున్నారు ఈ క్రమంలో ఆదివారం ప్రత్తిపాడు కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు అని సింగరాజు కుక్కుటేశ్వరరావు స్థానిక న్యాయవాదులు రామకృష్ణ ట్రాన్స్పోర్ట్ అధికారి మిథ్యం చిన్నారావు దంపతులుఆదివారం కలిసి ఎమ్మెల్యే సత్య ప్రభలు అభినందించారు ప్రతిపాడు శంకవరం రౌతులపూడి ఏలేశ్వరం మండలానికి చెందిన పలు శాఖల ఉద్యోగులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు నియోజకవర్గ సమస్యలను ఆయా గ్రామాల కార్యకర్తలతో సంప్రదించి పరిష్కారానికి కృషి చేస్తానని సత్య ప్రభ హామీ ఇచ్చారు తనకు ప్రతి గ్రామంలో తన విజయానికి కృషి చేసిన కార్యకర్తలను దేవుళ్ళుగా భావిస్తానన్నారు కుల మత వేదాలతో సంబంధం లేకుండా అందరికీ అందుబాటులో ఉంటాను అన్నారు ఆమె వెంట తెలుగుదేశం నాయకులు యాళ్ల జగదీష్ కొమ్ముల కన్నబాబు గోవింద నాయుడు కొండపల్లి శ్రీనివాస్ పలు మండలాలకు చెందిన తెలుగుదేశం నాయకులు ఉన్నారు

---

### ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో కృష్ణా జిల్లా పరిధిలో

## ట్రాఫిక్ మళ్లింపు

**- జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఐపీఎస్**



**విజయవాడ, జూన్ 9 (ఆంధ్రప్రత్రిక):** ఈనెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి వర్యులుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం మండల పరిధిలోని కేసరపల్లి, ఐటీ పార్క్ వద్ద నిర్వహిస్తున్న సందర్భంగా, ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు, అధికారులు హాజరవుతున్న సందర్భంగా, వాహనదారులు ఎలాంటి ఇబ్బంది పడకుండా, వారి రవాణాకు అంతరాయం ఏర్పడకుండా, పలు ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను జిల్లా పోలీసులు ఏర్పాటు చేయడం జరిగింది. కావున ప్రజలు ఈ ట్రాఫిక్ మళ్లింపులను దృష్టిలో ఉంచుకొని, మీ యొక్క ప్రయాణాలు నిర్ణయించుకోవాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఐపీఎస్ పత్రికా ముఖంగా తెలియజేశారు.

---

## రౌతులపూడి మండలంలో మోడీ ప్రమాణ స్వీకారం సంబరాలు



**రౌతులపూడి జూన్ 09 (ఆంధ్రప్రత్రిక) :** నరేంద్ర మోడీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రైతులపూ డి మండలం లచ్చిరెడ్డి పాలెం గ్రామంలో చిట్రా పాపా రావు కాకినాడ జిల్లా యువమోర్చా యువ మోర్చా అధ్యక్షులు అయినటువంటి ఆద్వర్యంలో మరియు రౌతులపూడి మండలం అధ్యక్షులు ఊట శ్రీను , జమీల్ , శ్రీనివాస్ ,రౌతులపూడి మండల ప్రధాన కార్యదర్శి ఎనుముల రాజ ఘనంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. అంతేకాకుండా చట్రా పాపారావు మాట్లాడుతూ మన ప్రధానమం త్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తున్నారు. ఎందువలనంటే ఆయన ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించి పేద ప్రజల గుండెల్లో దేవుడిలా నిలిచారు అని ఆయన మాటల్లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోళ్ళ శివరామకృష్ణ గ్రామ బిజెపి కార్యకర్తలు మరియు యువత పాల్గొనడం జరిగింది.

---

### పిఎం విశ్వకర్మ దరఖాస్తు చేసుకున్న వారికి

## శిక్షణా తరగతులు ప్రారంభం



**బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం జూన్ 09 (ఆంధ్రప్రత్రిక) :** చీరాల సింక్రో సర్వ్ గ్లోబల్ సొల్యూషన్స్ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ దరఖాస్తు చేసుకున్న వారికి చీరాలలో శిక్షణా తరగతులు ప్రారంభించామని సెంటర్ హెడ్ కె స్పందన దేవి,సౌభాగ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరకాస్తున్న చేసుకున్న వారిలో మొదటగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నుంచి 30 మంది సెలెక్ట్ అయ్యారని వారికి శిక్షణా తరగతులు ప్రారంభించామని తెలిపారు. ఇంత మందికి అవగాహన తెలియజేసిన కర్లపాలెం తాపీ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిముల్లా కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఐదు రోజుల పాటు శిక్షణ ఉంటుందని తరువాత వ్రాత పరీక్ష నిర్వహించి దానిలో పాస్ ఐన వారికి సర్టిఫికెట్ అందిస్తామన్నారు. వీరికి టూల్ కిట్ కి గాను రూ 15000 కూపన్ వస్తుంది అన్నారు. ఆ కూపన్ తో వారు టూల్ కిట్ సమకూర్చుకోవాలన్నారు.అదే విధం గా బ్యాంక్ లో ముందుగా లక్ష రూపాయల లోన్ మంజూరు అవుతుందని ఆ లోన్ 18 నెలలలో చెల్లించాలని, చెల్లించాక మరల రూ 2 లక్షల లోన్ వస్తుంది అని వివరించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

### గంగమ్మ సేవలో టిడిపి మండల అధ్యక్షుడు

## గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి, జూన్ 09 (ఆంధ్రప్రత్రిక) :** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆయనను ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీధర్ రాజు, బోయకొండ సుబ్బు, ఆమీనిగుంట శంకర, చారాల మంజునాథరెడ్డి, డీజిల్ మధు, అర్జున్, పరమేష్, కృష్ణారెడ్డి, నాగరాజు రెడ్డి, కళ్యాణ్, బుస ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ అధినేతకు శుభాకాంక్షలు




**విజయవాడ, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** 2024 లోక్ సభ అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ హృదయ పుర్వక శుభాకాంక్షలు తెలుపుతుంది. వారి విజయాన్ని స్వాగతిస్తుంది. ఎన్డీఏ ప్రభుత్వ నిర్మాణంలో మీ స్థానం అత్యంత కీలకమైనదని తద్వారా మీరు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను పరిపూర్తి చేస్తారని పార్టీ ఆశిస్తుంది. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సమాఖ్యా స్వరూపాలకు ప్రమాదం ఏర్పడిన నేటి తరుణంలో మీరు కీలక స్థాయికి చేరడం ఆహ్వానించదగ్గ పరిణామం. రాష్ట్ర ప్రజలు తమ ఆకాంక్షలను నెరవేర్చే నేతగా మీకు అపూర్వ విజయం అందించారు. మీ స్థాయి రాష్ట్రం, దేశంతో పాటు అంతర్జాతీయ స్థాయికి చేరాలని కాంక్షిస్తూ వెల్ఫేర్ పార్టీ అఫ్ ఇండియా మీముందు ఈ క్రింది అంశాలను ప్రతిపాదిస్తుంది. రాష్ట్ర ప్రత్యేక హెూదా, విభజన హామీలను కేంద్రం నుండి పొందాలి. రాష్ట్ర ప్రజల కలల పంట పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు రాబట్టాలి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి. కేజీ బేసిన్లో రాష్ట్ర వాటాను సాధించాలి. రైల్వేజోను, కడప ఉక్కు కోస్టల్ కారిడార్ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు ప్రణాళికలు సాధించాలి. మన దేశం సమాఖ్య స్వరూపమే కాదు, ఇది యూనియన్ ఆఫ్ స్టేట్స్ కూడా. దాని స్వరూపం మీ ద్వారా పరిరక్షింపబడాలి. కేంద్ర ప్రభుత్వం దళితులు, మైనారిటీలు, ఓబీసీలకు అందించే స్కాలర్షిప్పుల పునరుద్ధరణ కోసం వారి ఆర్థిక, విద్యా, వైద్య,ఉద్యోగ సాధనలో సహకారం అందించాలి. అంతర్జాతీయంగా మన విదేశీ వ్యవహారాలను శాంతి స్థాపన కోసం, బలహీన దేశాల రక్షణ కోసం, బలవంత దేశాల దౌర్జన్యాలను, ఆక్రమణలను నిరోధించేందుకు వినియోగించాలి. దేశంలో ప్రజాస్వామ్యం, మత సామరస్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కృషి చేయాలి. అన్యాయంగా నిర్బంధించి ఉన్న దళిత, ఆదివాసి, మైనారిటీ, ప్రజాస్వామిక యువతీ, యువకుల విడుదలకు కృషిచేయాలి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి మీ నాయకత్వానికి మైనారిటీలు స్వాగతం పలికారు. రాష్ట్ర, కేంద్ర మంత్రి వర్గంలోనూ మైనారిటీ ప్రతినిధికి అవకాశం కల్పించండి. రాష్ట్ర మంత్రి వర్గంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ప్రజల హృదయాలలో శాశ్వత స్థానం పొందగలరని కోరుతూ నేటి రాష్ట్ర వర్కింగ్ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె.యమ్.ఎ సుబాన్, ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జాని, కార్యదర్శులు సత్యనారాయణ, హకీమ్, మున్వర్, కరీమ్, జమాన్, ఇనాయతుల్లా, కోశాధికారి మక్బూల్ పాల్గొన్నారు.

## ఆంధ్ర రత్న భవన్‌లో
# డా. ఎన్.జి.రంగాకు ఘన నివాళి



**అమరావతి,జూన్ 9 (ఆంధ్రపత్రిక):** విజయవాడ, ఆంధ్రరత్న భవన్లో రైతుబిడ్డ, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డా. ఎన్.జి. రంగాకు ఘన నివాళి అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లర్పించారు. ఈ కార్యక్రమానికి ఎపిసిసి ఉపాధ్యక్షులు వి. గురునాధం, ఆర్.టి.ఐ. రాష్ట్ర ఛైర్మన్ పి.వై. కిరణ్, విజయవాడ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# పాత్రికేయులకు దారి దీపం రామోజీరావు

**విజయవాడ, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మరణం పత్రిక రంగానికి తీరని లోటని ఏపిజేఏసి అమరవతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు,స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోషియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధికారి వి.వి.మురళి కృష్ణనాయుడు ఆదివారం ఒక ప్రకటన ద్వారా సంతాపం వ్యక్తం చేశారు. రామోజీరావు అతి సామాన్య కుటుంబంలో పుట్టి తన నిరంతర శ్రమ, కృషి, పట్టుదలతో,అనితర ప్రతిభతో పత్రిక రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న గొప్ప మనిషి యని ఆయన నేటి యూవతరాని ఆదర్శప్రాయుడు అని వారు కొనియాడారు.ఈ సమాజంలో మరుగున పడిన మారుమూల ప్రాంతాల్లో ఉన్న మట్టిలో మాణిక్యం లాంటి మహెూన్నత వ్యక్తిత్వం గల మనుషులను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు,అతి సామాన్యమైన మనుషులను సైతం,తన మీడియా ద్వారా వెలుగులోకి తేవడం, మారుమూల కుగ్రామాల్లోని సమస్యలు సైతం ప్రభుత్వాలకు, బాహ్య ప్రపంచానికి చాటి చెప్పడం విజయవంతంగా నిర్వహించారని అని గుర్తు చేశారు.రామోజీరావు సేవలు మరువలేని వని, సమాజం మీద చెరగని ముద్ర వేసుకున్నారు. రామోజీ ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుని ప్రార్థిస్తూన్నట్లును, అలాగే ప్రగాఢ సంతాపం, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఏపిజే ఏసి అమరావతి రాష్ట్రకమిటి తరుపున ప్రకటిస్తున్నామని తెలిపారు.

# తూర్పులో డబుల్ హ్యాట్రిక్ ఇచ్చిన ప్రజలు

## మాజీ కార్పొరేటర్ చందన సురేష్



**విజయవాడ, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు వారి తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టారని, ఒకే ఎన్నికల్లో పోటి చేసేన ఇద్దరికీ కూడా ప్రజలు హ్యాట్రిక్ ఫలితాలు అందించారని, గద్దె రామమోహన్కు హ్యాట్రిక్ విజయం అందిస్తే వైకాపా అభ్యర్థికి హ్యాట్రిక్ ఓటమి చెందడంతో తూర్పులో డబుల్ హ్యాట్రిక్ వచ్చిందని మాజీ కార్పొరేటర్ చందన సురేష్ తెలిపారు.ఆదివారం ఉదయం కృష్ణలంక 22వ డివిజన్లో మాజీ కార్పొరేట ర్ చందన సురేష్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ మోహన్, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, బొప్పన భవకుమార్లు పాల్గొన్నారు. తొలుత రామోజీ రావు మరణానికి నివాళులర్పించి 5 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేకు కట్ చేసి కార్యర్తలకు, ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చందన సురేష్ మాట్లాడుతూ విజయవాడ తూర్పు నియోజక వర్గంలో పనిచేసే వారికే ప్రజలు పట్టం కడతారని ఇది మరోసారి రుజువు చేశారని కాపు నాయకులు మాజీ కార్పొరేటర్ చందన సురేష్ తెలిపారు. గద్దె రామమోహన్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తూ ముందుకు సాగారని అందువల్లే అత్యధిక మెజార్టీతో ప్రజలు విజయాన్ని చేకూర్చారన్నారు.ఈ కార్యక్రమంలో గొరిపర్తి నామేశ్వరరావు, తోట శ్రీను, పెద్ది అన్నారావు, కొవ్వూరి కిరణ్, నడికొప్పుల శివ అప్పన్న, క్రాంతి ఫ్రెండ్స్ సర్కిల్ వారు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతికి
# చౌడేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంతాపం




**చౌడేపల్లి,జూన్09(ఆంధ్రపత్రిక):** అక్షర యోధుడు రామోజీరావు మృతికి చౌడేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్ నందు ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రతి అక్షరం సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమించిన రామోజీరావు నేటి జర్నలిజానికి ఆదర్శప్రాయుడని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు



**చౌడేపల్లి,జూన్09(ఆంధ్రపత్రిక):** కవింపు చర్యలకు రాజకీయ పార్టీలు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని సీఐ కృష్ణారెడ్డి, ఎస్సై ప్రతాపరెడ్డిలు హెచ్చరించారు. ఆదివారం పట్టణంలో పోలీసులతో కవాతు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవరైనా కవ్వింపు చర్యలు పాల్పడుతూ అసాంఘిక కార్యక్రమాలు చేపడితే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఎలాంటి చర్యలకు పాల్పడరాదని హితోపలికారు, అనంతరం పట్టణంలోని బస్టాండ్, బజార్ వీధి, నేతాజీ నగర్ తదితరు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావు విగ్రహాన్ని పునఃప్రతిష్టించిన
# ప్రతి ఒక్కరికి అభినందనలు



**ఐరాల, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లాలో ఐరాల మండలం 2019 ఎన్నికల తర్వాత చిత్తూరు నగర నడిబొడ్డున ఉన్నటువంటి తెలుగుజాతి ఆత్మగౌరవం,టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని కుతంత్రాలతో అప్పటి అధికార పార్టీ అయిన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ వారు అక్రమంగా తొలగించడం అందరికీ తెలిసిందే,దీనిపై జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి శ్రేణులు మరియు ఇతర పార్టీ నాయకులు అనేకమంది.రాజకీయాలకి ,పార్టీలకతీతంగా వివిధ రీతిలో నిరసన తెలియజేశారు. అయినప్పటికీ అప్పటి వైసిపి ప్రభుత్వం ఖాతరు చేయకపోగా కొంతమంది పై అక్రమ కేసులు పెట్టి పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఇదే విషయంపై అప్పట్లో అన్ని పార్టీల నాయకులు, టిడిపి, బీఎస్పీ, సీపీఐ,సిపిఎం, జనసేన కలిసి ఐక్యవేదిక ఏర్పాటు చేసి ఎన్టీఆర్ విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలని జిల్లా కలెక్టర్ ని కలిసి విన్నవించినప్పటికీ ఉపయోగం లేదు,కాగా నిన్న చిత్తూరు నగరంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ,మాజీ మంత్రి,ప్రస్తుత పలమనేరు ఎంఎల్ఏ అమర్నాథ్ రెడ్డి ,టిడిపి జిల్లా అధ్యక్షులు రాజన్ ,పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మరియు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని తదితర టిడిపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహ పున:ప్రతిష్ట చేయడం చాలా సంతోషంగాను,గర్వంగానూ ఉంది. నందమూరి తారక రామారావు పార్టీలకు అతీ తంగా తెలుగువారికి, యావత్ తెలుగు జాతికి గర్వకారణం అలాంటి నాయకుడికి ఇలా అవమానకర రీతిలో నడచుకున్న వైసీపీ పార్టీకి ప్రజలు ఈ ఎన్నికల్లో గట్టిబుద్ధి చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. దివంగత నాయకులను పార్టీలకతీ తంగా,రాజకీయాలకి అతీతంగా గౌరవించుకోవాల్సిన సంస్కృతి, భాధ్యత ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. ఈ బృహత్కర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మా తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.

# అధ్య జన్మదిన వేడుకలు



**ఐరాల, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** ఐరాల మండలం ఘనంగా నిర్వహించిన అధ్య జన్మదిన వేడుకలు. పారిశ్రామికవేత్త కిషోర్, కావ్య,వారి కుమార్తె జన్మదిన వేడుకలను షిరిడిలో జూన్ 8 ఘనంగా నిర్వహించారు, అనంతరం పలువురికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు నిరుపేదలకు వస్త్ర దానం కార్యక్రమం నిర్వహించారు, అనంతరం జన్మదిన వేడుకల్లో కేక్ ని కట్ చేసి పలువురికి పంచిపెట్టారు, పలువురు అధ్యనీ నిండు నూరేళ్లు, బాగా చదువుకొని ఎదగాలని దీవించారు, ఈ కార్యక్రమంలో మునిరాజుల నాయుడు, వనజ, భవ్య, మానస, సాయి, హేమంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీవించారు.

# విజయోత్సవ ర్యాలీ

## తెలుగుదేశం- జనసేన పార్టీల ఆధ్వర్యంలో



**విజయవాడ, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** కూటమి అభ్యర్థి గద్దె రామ్మోహన్ ఘన విజయం సాధించడంతో 15వ డివిజన్ తెలుగుదేశం- జనసేన పార్టీల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్, అమ్మిశెట్టి వాసు, బొప్పన భవకుమార్లు హాజరైయ్యారు. తొలుత వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి గద్దె రామ్మోహన్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీనీ ప్రారంభించారు. స్క్రూ బ్రిడ్జి వద్ద ఉన్న వంగవీటి మోహన్ రంగ పార్కు వద్ద నుంచి ఈ ర్యాలీ ప్రారంభమై డివిజన్ లోని పలు వీధుల్లో జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో గాది రెడ్డి అమ్ములు, పఠాన్ హయత్ ఖాన్, దేవభక్తుల సుబ్రహ్మణ్యం, అబ్బు, చిన్న ఈశ్వరరావు, నరసింహారెడ్డి, ఎం వంశీ, సిద్దయ్య, చెరుకూరి మురళీ, అంకెం రవి, సట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతో సాధ్యం



**ఎమ్మిగనూరు, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతో సాధ్యమని సమతా సైనిక్ దళ్ రాయలసీమ కన్వినర్ సి. రంగయ్య పేర్కొన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో సి. రంగయ్య మాట్లాడుతూ అధికార పార్టీ ఓటమి ప్రతిపక్ష పార్టీ గెలుపు లో కీలక పాత్ర పోషించిన సమతా సైనిక్ దళ్ అని ఎద్దేవా చేశారు. భారీ మెజారిటీ తో గెలుపొందిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారపార్టీ ఓటమిని గత రెండు సంవత్సరాలనుండి పునాది వేసి కంకణం కట్టుకుని దళితులకు ఎస్సీ, ఎస్టీ బిసి మైనారిటి లపై జరిగిన దాడులు హత్యలు హత్యాచారాలు అన్యాయాలు అక్రమాలు ప్రజలలోకి రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోని వెళ్లి చైతన్యం చేయడంలో ప్రధాన పాత్ర పోషించామన్నారు. సమతా సైనికులను ప్రణాళిక ప్రకారం నడిపించిన రాష్ట్ర అధ్యక్షులు పాలేటి ఉమా మహేశ్వర రావ్ మరియు పిల్లి సురేంద్ర బాబు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. నియోజక వర్గం రెండవ సారిగా గెలుపొందిన ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ కోసం కష్టపడే వారిని తెలుగుదేశం పార్టీ గుండెల్లో పెట్టుకుంటుందని హర్షించారు. తెలుగుదేశం దేశం కూటమి పాలనలో మరో సారి రాష్ట్ర సంక్షేమ అభివృద్ధిలో ప్రజలు తులతూగాలని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సారి చంద్రబాబు కేంద్రంలో చక్రం తిప్పి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయగలరని ఆశభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లేష్ వైస్ ప్రెసిడెంట్ పరమేష్ యువదళం జిల్లా నాయకులు బలరాం రాముడు తారక్ సీనియర్ నాయకులు పెటయ్య నాగలదిన్నె ఈరన్న నరసప్పలు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న
# మాజీ చైర్మన్ ఎస్ కె ఆర్



**చౌడేపల్లి,జూన్09(ఆంధ్రపత్రిక):** ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాన్ని మాజీ చైర్మన్ ఎస్కె వెంకటరమణారెడ్డి, ఆదివారం సందర్శించారు. ఆలయ అధికారులు ఆయనను సాదరంగా ఆహ్వానం పలికి గంగమ్మ దర్శనం గావించారు. అనంతరం వేద మండపంలో ఆశీర్వాదం అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో అమ్మవారిని దర్శించుకున్నామని. అదేవిధంగా దైవచింతన ఆలయ అభివృద్ధి, చేసే వారికే నియోజకవర్గ బాధ్యులు కానీ జిల్లా మంత్రులు బోయకొండ చైర్మన్ ఇవ్వాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ నేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తాను పనిచేస్తున్నానని పదవులు ఆశించి చేయలేదన్నారు. ఊపిరి ఉన్నంతకాలం తెలుగు దేశం పార్టీలోనే ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మనోహర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి నిత్య అన్నదానానికి,
# గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం



**ఐరాల, జూన్, 9 (ఆంధ్ర పత్రిక):** చిత్తూరు జిల్లా ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి ట్రస్ట్కి విరాళం -20,00,000 రూపాయలు డిడి మరియు గో సంరక్షణ ట్రస్ట్కి విరాళం 15,00,000. రూపాయలు (చెక్కు) దాత - ఏ. గోపీనాథ్, వారి కుటుంబ సభ్యులు, బొమ్మనహళ్లి, బెంగళూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ.వో వెంకటేశు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## బంగారుపాళ్యంలో
# నానిని సన్మానించిన భాష్యం వంశీ



**బంగారుపాళ్యం-జూన్ 9(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలానికి విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని బంగారుపాళ్యం మండలానికి చెందిన మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు భాష్యం వంశీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నిలుచున్న కారును ఢీకొన్న టెంపో

## - ఒకరి మృతి

బంగారుపాళ్యం-జూన్ 9(ఆంధ్రపత్రిక)..చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కె.జి.సత్రం వద్ద జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం రోడ్డు పక్కోలో నిలిపి ఉన్న కారును మామిడి కాయల లోడ్డుతో వెళుతున్న ఈచర్ వాహనము ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా మునిపల్లి మండలం మరియు గ్రామానికి చెందిన సుమారు 12సం రాలు వయసు గల ఎం.లోకేష్ అనే బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు.బాలుని అత్త మామ గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వీరు బెంగళూరు నుండి తిరుమల వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికీ గాయాలు





**గూడూరు, (ఆంధ్రపత్రిక):** గూడూరు రూరల్ మండలం పరిధిలోని, ఇందిరమ్మ కాలనీ సమీపంలో రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ వ్యక్తులకు గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు ఇందిరమ్మ కాలనీకి చెందిన నాగేంద్ర మోటారు బైక్ మీద గూడూరులో పనులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా అదే మార్గంలో నెల్లూరుకి చెందిన ప్రవీణ్ ,నాగరాజు అనే ఇద్దరు వెడిచేర్ల నుండి నెల్లూరు కి బైక్ పై వెళ్తుండగా ఇదే క్రమంలో ఇందిరమ్మ కాలనీ వద్ద ఎదురుగా బైక్ లు ఢీకొనడంతో గాయాలు పాలైనారు. దీంతో 108 ద్వారా గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.అనంతరం రూరల్ పోలీస్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాజధాని ప్రాంతంలో సిఎస్ పర్యటన..

(మొదటిపేజీ తరువాయి)

నివాసాలు, అఖిలభారత సర్వీసు అధికారుల క్వార్టర్స్, హైకోర్టు, నాలుగో తరగతి సిబ్బంది నివాసాలను పరిశీలించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసేలోపు రాజధానిలో పరిశుభ్రత పనులు పూర్తి చేస్తామన్నారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు 94 జేసీబీలతో 34 ప్రాంతాల్లో పనులు కొనసాగిస్తున్నామన్నారు. గత ఐదేళ్లుగా ఎలాంటి పనులు చేయని భవనాల నాణ్యతపై ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏపీ బెవరేజెస్, మైనింగ్, సీఐడీ కార్యాలయాలను జప్తు చేసి వాటిలో కీలక దస్త్రాలు స్వాధీనం చేసుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సీఎస్ చెప్పారు. సీఎస్తో పాటు సీఆర్డీయే కమిషనర్ వివేక్ యాదవ్ తదితరులు రాజధాని ప్రాంతంలో పర్యటించారు.

## ముగిసిన రామోజీరావు అంత్యక్రియలు

(మొదటిపేజీ తరువాయి)

సిటీలోని విశాలమైన ప్రాంతంలో ఆయన నిర్మాణం చేయించుకున్న ఆ స్మృతి కట్టడం వద్దే అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. రామోజీరావు చితికి కుమారుడు, ఈనాడు ఎండీ సీహెచ్ కిరణ్ నిప్పంటించారు. రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది, అభిమానుల 'జోహార్ రామోజీరావు' నినాదాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి. అంత్యక్రియల్లో తెదేపా అధినేత చంద్రబాబు, నారా లోకేశ్తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్కతో పాటు భాజపా ఎంపీలు కిషన్రెడ్డి, బండి సంజయ్ తదితరులు హాజరయ్యారు. ఏపీ నుంచి కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, రఘురామకృష్ణరాజు, అరిమిల్లి రాధాకృష్ణ, వెనిగండ్ల రాము, పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

## గాజాలో ఆగని దాడులు

(మొదటిపేజీ తరువాయి)

ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్లో భారీగా పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే శనివారం హమాస్ చెరలో ఉన్న నలుగురు బందీలను ఇజ్రాయెల్ సైన్యం రక్షించింది. రెండు వేర్వేరు ప్రదేశాల నుంచి వీరిని ప్రత్యేక దళాలు కాపాడాయని తెలిపింది. గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్ సరిహద్దు గ్రామాలపై దాడి చేసి 250 మందిని హమాస్ బందీలుగా పట్టుకున్న సంగతి తెలిసిందే. వీరిలో కొంత మందిని నవంబరులో జరిగిన కాల్పుల విరమణ సమయంలో విడిచిపెట్టింది. ఇంకా 120 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ తెలిపింది. బందీలను రక్షించే ప్రయత్నంలో భాగంగా ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడుల్లో భారీగా పాలస్తీనియన్లు మృతి చెందారని ఏపీ వార్తా సంస్థ తెలిపింది. దేర్ అల్ బలాహ్ లోని అల్-అక్సా ఆసుపత్రికి దాదాపు 34 మృత దేహాలు వచ్చాయని తెలిపింది. వంద మందికి గాయాలయ్యాయని పేర్కొంది.

## రామోజీరావు పాడె మోసిన చంద్రబాబు



(మొదటిపేజీ తరువాయి)

చేరింది. అంత్యక్రియలకు తెదేపా అధినేత చంద్రబాబు హాజరయ్యారు. స్మృతి వనం వద్ద నివాళులర్పించిన అనంతరం రామోజీరావు పాడె మోశారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, సినీ ప్రముఖులు, రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కేంద్ర కేబినెట్..

(మొదటిపేజీ తరువాయి)

రామ్మోహన్నాయుడికి స్థానం దక్కగా.. మూడు సార్లు ఎంపీగా ఆయన ఎన్నికయ్యారు. బీసీ సామాజిక వర్గం నుంచి కేంద్ర కేబినెట్ పదవిని రామ్మోహన్ దక్కించుకున్నారు. టీడీపీలో రెండో మంత్రి పదవిని పెమ్మసాని చంద్రశేఖర్ దక్కించుకున్నారు. దేశంలోని అత్యంత ధనవంతుడైన ఎంపీ అభ్యర్థిగా పేరొందిన పెమ్మసాని చంద్రశేఖర్.. తొలిసారి ఎంపీగా గెలిచి మంత్రి పదవి దక్కించుకున్నారు. ఎన్నికలకు కొద్ది నెలల ముందే టీడీపీలో చేరి, ఎంపీ సీటును పెమ్మసాని దక్కించుకున్నారు. బీజేపీ నుంచి నరసాపురం ఎంపీ శ్రీనివాస వర్మను మంత్రి పదవి వరించింది. తొలిసారి ఎంపీగా శ్రీనివాస వర్మ ఎన్నికయ్యారు. పురందేశ్వరి, సీఎం రమేష్లకు తొలి కేబినెట్లో అవకాశం దక్కలేదు. క్షత్రియ, కమ్మ, కొప్పుల వెలమ సామాజికవర్గాలకు కేంద్ర మంత్రి పదవులు దక్కాయి.

## ఒకే రన్వేపైకి రెండు విమానాలు

(మొదటిపేజీ తరువాయి)

తప్పినట్లయింది. అసలు ఈ ఘటన జరగడానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) కమ్యూనికేషన్ లోపమే కారణమని వెల్లడైంది. ఇండోర్ నుంచి వచ్చిన ఇండిగో విమానానికి పొరపాటున ల్యాండింగ్కు అనుమతిచ్చినట్లు తేలింది. ఇండిగో విమానం ల్యాండింగ్కు కొన్ని సెకన్ల ముందు ఇదే రన్వేపై తిరువనంతపురం వెళ్లాల్సిన ఎయిర్ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఎయిర్ఇండియా విమానం గాల్లోకి లేవడం సెకన్లు ఆలస్యమైనా భారీగా ప్రాణ నష్టం జరిగేది. ఈ ఘటనపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) విచారణ ప్రారంభించింది. ఇండిగో విమానం ల్యాండ్ అయ్యేందుకు క్లియరెన్స్ ఇచ్చిన ఏటీసీ ఉద్యోగిని ఇప్పటికే తొలగించారు.

## రాజకీయాలకు పాండియన్ గుడ్బై

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన ప్రచారం వల్లే పార్టీ ఓడిపోతే క్షమించండి. నేను చాలా చిన్న గ్రామం నుంచి వచ్చాను. ఐఏఎస్ అయి ప్రజలకు సేవ చేయడం చిన్నతనం నుంచే నాకల. పూరీ జగన్నాథుని ఆశీస్సులతో అది సాధించగలిగాను. మా కుటుంబం ఒడిశాలోని కేంద్రపరకు చెందినది కావడం వల్లే ఒడిశాకు వచ్చాను. నేను ఒడిశాలో అడుగుపెట్టినప్పటి నుంచి ఇక్కడి ప్రజల కోసం కష్టపడి పనిచేశా'అని చెబుతూ వీకే పాండియన్ భావోద్వేగానికి గురయ్యారు.

## రాహుల్ కీలక వ్యాఖ్యలు

**దిల్లీ,జూన్ 9 :** వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్- యూజీ పరీక్ష- 2024లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. విద్యార్థుల తరుపున ఇదే అంశంపై పార్లమెంట్లో గళమెత్తుతామని స్పష్టం చేశారు. నీట్ పరీక్షల్లో లోపాల కారణంగా సుమారు 67మంది ప్రథమ ర్యాంక్ రావడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయక ముందే నీట్ పరీక్షల కారణంగా 24 లక్షమంది విద్యార్థులు, వారి కుటుంబాలను నాశనం చేసింది. ఒకే పరీక్షా కేంద్రంలోని 6 మంది విద్యార్థులు గరిష్ట మార్కులతో పరీక్షలో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. చాలా మంది విద్యార్థులకు టెక్నికల్గా సాధ్యం కాని విధంగా మార్కులు వచ్చాయి. అదెలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అయినప్పటికీ నీట్ పేపర్ లీక్ అయ్యిందని కేంద్రం ఒప్పుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ బలమైన ప్రణాళికను రూపొందించింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా పేపర్ లీకేజీలు కాకుండా ఉండేలా చట్టం చేస్తే.. పేపర్ లీకేజీల నుంచి విద్యార్థులను పేపర్ లీక్ నుండి విముక్తి చేస్తామని హామీ ఇచ్చాము అని ఆయన అన్నారు. లోక్సభలో ఈ అంశాన్ని లేవనెత్తుతానని రాహుల్ గాంధీ అన్నారు. ఈ రోజు నేను దేశంలోని విద్యార్థులందరికీ పార్లమెంటులో మీ వాయిస్గా మారుతా. మీ భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను గట్టిగా లేవనెత్తుతానని హామీ ఇస్తున్నాను అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## భారతీయ కార్లకు ఫుల్ డిమాండ్

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికుల వాహనాల ఎగుమతులు 4,04,397 యూనిట్లుగా ఉన్నాయి. ఈ సంఖ్య 2021-22 ఆర్థిక సంవత్సరంలో 577,875 యూనిట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 662,703 యూనిట్లగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరంలో, ఎగుమతులు 672,105 యూనిట్లుగా ఉన్నాయి. ఇది 2020-21 కంటే 2,67,708 యూనిట్లు ఎక్కువ. ఎగుమతుల్లో మారుతి సుజుకి రికార్డ్ క్రియేట్ చేసింది. మారుతీ సుజుకి ఇండియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతి మాట్లాడుతూ.. కంపెనీ ఎప్పటికప్పుడు కొత్త ఉత్పత్తుల మీద పనిచేస్తుంది. అంతే కాకుండా టయోటాతో ఏర్పరచుకున్న భాగస్వామ్యం ప్రపంచ ఎగుమతుల్లో కీలక పాత్ర పోషించడంలో సహాయపడింది. కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 100 కంటే ఎక్కువ దేశాలకు తమ కార్లను ఎగుమతి చేస్తోందని.. ప్రస్తుతం కంపెనీకి దక్షిణాఫ్రికా, సౌదీ అరేబియా, చిలీ, మెక్సికో, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశాలు ప్రధాన మార్కెట్. భారత్ నుంచి బాలెనొ, డిజైర్, ఎస్-ప్రెస్సో, గ్రాండ్ విటారా, జిమ్నీ, సెలెరియో, ఎర్టిగా వంటి కార్లను మారుతి సుజుకి ఎగుమతి చేస్తోంది.

# మోదీ అనే నేను

(మొదటిపేజీ తరువాయి)

చోటు దక్కింది. మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దాదాపు 8వేల మంది దేశ, విదేశీ ప్రముఖులతో పాటు సార్క్ సభ్య దేశాల నేతలు హాజరయ్యారు. సుప్రీంకోర్టు సీజే జస్టిస్ డీవై చంద్రచూడ్, మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెదేపా అధినేత చంద్రబాబు, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, సినీనటులు షారుక్ ఖాన్, రజనీకాంత్తో పాటు ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి, పలు పీఠాలకు చెందిన అధిపతులు తరలివచ్చారు. వరుసగా మూడో సార్వత్రిక ఎన్నికల్లోనూ భాజపాను విజయపథంలో నడిపించిన నరేంద్ర మోదీ.. తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ తర్వాత అంతటి ఘనత సాధించిన నేతగా చరిత్ర సృష్టించారు. నెహ్రూ తర్వాత ఏ ప్రధానీ వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈ స్థాయిలో గెలిపించిన దాఖలాల్లేవు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్ లోని పేద కుటుంబంలో జన్మించిన మోదీ.. రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. తనదైన నాయకత్వ పటిమతో వరుసగా 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో కమలం పార్టీకి సంపూర్ణ మెజార్టీ సాధించిపెట్టారు. ఈ లోక్సభ ఎన్నికల్లో 'మోదీ గ్యారంటీ' పేరుతో గెలుపు బాధ్యతలను తన భుజస్కంధాల మీద వేసుకుని.. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని విజయతీరాలకు చేర్చారు. అటల్ బిహారీ వాజ్పేయి అనంతరం మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రెండో కాంగ్రెసేతర నేత మోదీనే అత్యధిక



కాలం ప్రధానిగా పనిచేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడిగానూ రికార్డు సృష్టించారు.

**కేంద్రమంత్రిగా పెమ్మసాని**

రాష్ట్రపతి భవన్లో నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోదీచే ప్రమాణ స్వీకారం చేయించారు. కేంద్ర సహాయ మంత్రిగా గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీలో కూటమికి మంచి మెజార్టీ రావడం, కేంద్రంలో టీడీపీ మద్దతు చాలా ముఖ్యం అవ్వడంతో ఈ సారి టీడీపీకి కేబినెట్ స్థానాలు దక్కాయి, అందులో పెమ్మసానికి కూడా చోటు దక్కింది. దేశంలో అత్యంత ధనవంతుడైన ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్ నిలిచారు.

**కేంద్రమంత్రిగా రామ్మోహన్ నాయుడు**

రాష్ట్రపతి భవన్లో నరేంద్రమోదీ వరుసగా మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోదీచే ప్రమాణ స్వీకారం చేయించారు. కేంద్ర మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీలో కూటమికి మంచి మెజార్టీ రావడం, కేంద్రంలో టీడీపీ మద్దతు చాలా ముఖ్యం అవ్వడంతో ఈ సారి టీడీపీకి రెండు కేబినెట్ స్థానాలు దక్కాయి, అందులో పెమ్మసానికి కూడా చోటు దక్కింది.

## చరిత్ర సృష్టించిన సిలికానాంధ్ర స్నాతకోత్సవం..

**దిల్లీ,జూన్ 9 :**కాలిఫోర్నియాలో సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం ఆరవ స్నాతకోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ స్నాతకోత్సవం అత్యంత చరిత్రాత్మకమైనది. ఎందుకంటే రెండువేల ఏళ్ళనాటి చరిత్రలో తొలి సారిగా ఒక విదేశం..అంటే అమెరికాలో 16 మంది తెలుగులో మాస్టర్స్ డిగ్రీ పట్టాలు అందుకున్నారు. ఆ 16 మందిలో ఒకరు వంగెన్ చిట్టెన్ రాజు చెప్పారు. "సరిగ్గా 50 ఏళ్ళ క్రితం, 1974 లో బొంబాయి ఇండియన్ ఇన్స్ టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న నేను ఈ ఏడాది 2024లో తెలుగులో ఎంఏ పట్టా అందుకోవడం భలే ఆనందంగా అనిపించిందన్నారు" చిట్టెన్ రాజు .అందుకోసమే వంగెన్ చిట్టెన్ రాజు గారి కుటుంబం అంతా కలిసి ఈ స్నాతకోత్సవంలో పాల్గొనడానికి సిద్ధమయ్యింది. అయితే తెలుగులో పట్టభద్రులైన ఆ 16 మందిలో వంగెన్ చిట్టెన్ రాజుగారి వయసులో అందరికంటే పెద్ద ?వ్యక్తి. ఆయన 76 ఏళ్ల వయసులో సిలికానాంధ్ర విశ్వ విద్యాలయం లో ఈ ఎంఏ తెలుగు కోర్స్లో చేరడం జరిగింది. ఈ నేపథ్యంలోనే సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం వారు వేలిడిక్టోరియన్ స్థాయిలో ఆయన్ను మాట్లాడమని తగిన ఏర్పాట్లు కూడా చేశారు. వృధాప్య రీత్యా వచ్చే శారీరక సమస్యలు కారణంగా కాలిఫోర్నియాలో జరుగుతున్న సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి వెళ్లలేకపోయారు. దీంతో సహాధ్యాయులు రావడం కుదరకపోతే కనీసం వీడియోలో సందేశం పంపిస్తే దాన్ని ఈ కార్యక్రమం రోజున ప్రశారం చేస్తామని చెప్పారు. ఇదేదో బాగానే ఉందని వంగెన్ చిట్టెన్ రాజు గారు..తాను సిద్ధం చేసుకున్న గ్రాడ్యయేషణ? గౌనూ, టోపీ పెట్టుకుని తన ఇంట్లోనే కూర్చొని ప్రసంగం రికార్డు చేసి పంపించడం జరిగింది. ఆ ప్రసంగంలో ఆయన తెలుగు శాఖని పటిష్టం చేయడానికి, వంగూరి సంస్థ ఆశయాలు, భాష, సాహిత్యాల అభివృద్ధికి తన వంతుగా లక్ష డాలర్ల విరాళంతో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఎండోమెంట్ ఫండ్ ఫర్ తెలుగు స్టడీస్ పేరిట ధార్మిక నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దానికి అందరూ చప్పట్లు కొడుతూ స్టాండింగ్ ఓవేషన్ ఇవ్వడం జరిగింది. అంతేగాదు మన సనాతన భారతీయ భాషా, సాహిత్య, సాంస్కృతిక, సంగీత, నాట్య సంపదలని, కళారూపాలని స్నాతకోత్తర స్థాయిలో అధ్యయన అవకాశాలని కల్పిస్తున్న సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం, ఇతర వ్యవస్థలని మనం అందరం బలోపేతం చేయ్యాలి అని చెప్పారు. ఇలా అందరం కలిసి తలో చెయ్యి వేసి ప్రోత్సహిస్తేనే కదా బావితరాలకి మన సాంస్కృతిక అస్తిత్వాన్ని అందజేయగలం అని చెప్పారు చిట్టెన్ రాజు. ఇక వంగెన్ చిట్టెన్ రాజు గారి తోపాటు ఎంఏ పట్టాలు తీసుకుంటున్న 15 మంది ఎవరంటే.. ప్రముఖ రచయిత్రి కొమరవోలు సరోజ (కెనడా), అమెరికాలో పలు నగరాల నుంచి అమృతవల్లి కవి, భాస్కర్ రాయవరం, వేణు ఓరుగంటి, కిరణ్ సింహాద్రి, మధు కిరణ్ ఇవటూరి, పావని తణికెళ్ళ, ప్రసాద్ జోస్యుల, రామారావు పాలూరి, శ్రీ గౌరి బానావత్తుల, శ్రీని రామనాథం, సుమలిని సోమ, సువర్ణ ఆదెపు, వేణుగోపాల నారాయణ భట్ల, విద్యాధర్ తాతినేని తదితరులు. అలాగే మాకు అసమానమైన పాండిత్యమూ, బోధనా పటిమలతో రెండేళ్ళు పాఠాలు చెప్పి, పరీక్షలు పెట్టి, పరిశోధనలు చేయించి, థీసిస్ లు రాయించి పట్టాలు ఇప్పించిన ఆచార్యులు సి. మృణాళిని, పాలెపు వారిజా రాణి, అద్దంకి శ్రీనివాస్, లక్ష్మణ చక్రవర్తి, గురజాడ శ్రీశ్రీ, గంగిశెట్టి లక్ష్మీనారాయణ గార్లు. వీరిలో మృణాళిని గారు, వారిజా రాణి గారు తదితరులు ఈ స్నాతకోత్సవంలో పాలుపంచుకున్నారు. ఈ స్నాతకోత్సవం లో తెలుగు పట్టభద్రులతో పాటు కూచిపూడి నృత్యం, భరత నానాట్యం, హిందూస్తానీ సంగీతం, కర్నాటక సంగీతం, భరత నాట్యం విభాగాలలో సుమారు 40 మంది మాస్టర్స్, డిప్లమా లు అందుకున్నారు. అది కూడా చరిత్రలో ఒక మైలు రాయి. కాగా, ఈ స్నాతకోత్సవంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఆనంద్ కూచిభొట్ల, వైద్యులు డా. ముక్కామల అప్పారావు (డిట్రాయిట్) గారు, డా. కేశవ రావు గారు అనుకోని పనిమీద హ్యూస్టన్ వచ్చి వంగూరి చిట్టెన్ రాజుగారిని పరామర్శించడం విశేషం.

## యాత్రికుల బస్సుపై ఉగ్రదాడి..

**దిల్లీ,జూన్ 9 :** జమ్ము-కశ్మీర్ రియాసి జిల్లాలో ఉగ్రవాదులు దుశ్చర్యకు పాల్పడ్డారు. జమ్మూలోని రాయసి జిల్లాలో ఉన్న శివఖోడి గుహను సందర్శించేందుకు వెళ్తున్న యాత్రికుల బస్సుపై ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 9మంది యాత్రికులు మరణించారు. 33 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఎంతమందికి బుల్లెట్ గాయాలు అయ్యాయో ఇంకా తెలియరాలేదని రియాసి జిల్లా మేజిస్ట్రేట్ విశేష్ మహాజన్ తెలిపారు. ఉగ్రవాదుల దాడిపై సమాచారం అందుకున్న పోలీసులు,భద్రతా బలగాలు బాధితుల్ని రక్షించేందుకు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాదంలో గాయపడ్డ బాధితుల్ని రక్షించేందుకు స్థానికులు సహాయక చర్యల్ని ముమ్మరం చేస్తున్నాయి.



## మోదీకి వైఎస్ జగన్ అభినందనలు

**అమరావతి, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** దేశ ప్రధానిగా వరుసగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన నరేంద్ర మోదీకి వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్'లో వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. ఆదివారం(జూన్9) ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో జరిగిన కార్యక్రమంలో దేశ ప్రధానిగా నరేంద్రమోదీ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారంతో మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధాని పదవి చేపట్టిన రెండో వ్యక్తిగా మోదీ కొత్త రికార్డు క్రియేట్ చేశారు. ఓత్ ఆఫ్ ఆఫీస్తో పాటు ఓత్ ఆఫ్ సీక్రెసీ ప్రమాణాన్ని మోదీతో రాష్ట్రపతి చేయించారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్,శ్రీలంక,మాల్దీవులు,మారిషస్ ప్రధానులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.



## మద్యం అమ్మకాల్లో మార్పులు..

(మొదటిపేజీ తరువాయి)

చేయనున్నారు. ఆ వెంటనే జగన్ ప్రభుత్వంలో తీవ్ర విమర్శలకు కారణ మైన లిక్కర్ పాలసీ రద్దుకు సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ప్రస్తుతం ఇబ్బందికరంగా మారిన మద్యం అమ్మక విధానం రద్దు చేస్తూ..పొత్త పాలసీ ప్రకటించనున్నారు. దీంతో పాటుగా పాత బ్రాండ్ మద్యం అమ్మకాల ప్రారంభానికి రంగం సిద్ధం అవుతోంది. లిక్కర్ లవర్స్కు గుడ్ న్యూస్ చెప్పేందుకు ఏపీలో కొత్త ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్య తలు చేపట్టిన తరువాత ప్రస్తుత లిక్కర్ పాలసీ రద్దు దిశగా నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుత లిక్కర్ పాలసీ పైన పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు ఉన్నాయి. నాసిరకం మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ మందుబాబుల్లో ఆగ్రహం ఉంది. గతంలో తాము తీసుకునే బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో మందు బాబులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఊరూపేరూ లేని బ్రాండ్లు తెచ్చారంటూ అప్పటి విపక్షనేత చంద్రబాబు కూడా ప్రతి సభలో విమర్శలు చేస్తూ వచ్చారు. ప్రస్తుత పాలసీ రద్దు నాణ్యమైన బ్రాండ్లను... తాము అధికారంలోకి రాగానే అన్ని నాణ్యత కలిగిన బ్రాండ్లను మాత్రమే అందు బాటులో ఉంచుతామని ప్రతి సభలో ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఏపీలో మద్యం దుకాణాలు ప్రభు త్వ ఆధ్వర్యంలో నడుపుతున్నారు. కొత్త ప్రభుత్వం ఈ విధానం రద్దు చేసి తిరిగి ఆక్షన్ ద్వారా బార్లు, మద్యం దుకాణాలు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనివల్ల మద్యం ద్వారా వచ్చే ఆదాయం భారీగా పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఇందుకు సంబం ధించిన కసరత్తులు ఇప్పటికే ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రారంభించినట్లు సమా చారం. పాత బ్రాండ్ల రీ ఎంట్రీ ప్రయివేటు వ్యక్తులకు మద్యం దుకాణాలను అప్పగించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయానికి పెరగడమే కాకుండా మద్యం రేట్లు కూడా తగ్గుతాయని భావిస్తున్నారు. అదే సమయంలో జగన్ ప్రభుత్వానికి ముందు అందుబాటులో ఉన్న విధంగానే అన్నిరకాల మద్యం బ్రాండ్లు మందుబాబులకు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుత డిస్టలరీలను రద్దు చేస్తూ...తిరిగి కొత్త మద్యం దుకాణాలకు డిపాజిట్ ధరలను నిర్ణయించ నున్నారు. గతంలో అమలు చేసిన మద్యం విధానం పైన ఆరోపణలు ఉండటంతో విచారణ చేయించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, కొత్త ప్రభుత్వం వస్తూనే పాత మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావటంతో మందుబాబులకు రిలీఫ్ దక్కనుంది.

## రాజస్థాన్లో భూకంపం..

### భయంతో జనం పరుగులు

**రాజస్థాన్,జూన్ 9 :**రాజస్థాన్లో శనివారం అర్ధరాత్రి కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. సికార్, చురు, నాగౌర్ జిల్లాల్లో భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైంది. భూకంప కేంద్రం సికార్ జిల్లాలోని హర్ష పర్వతం అని తెలుస్తోంది. భూకంపం కారణంగా జనం భయాందోళనలతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. మీడియాకు అందిన సమాచారం ప్రకారం శనివారం అర్ధరాత్రి 11.47 గంటలకు ఈ భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపిన వివరాల ప్రకారం ఈ భూకంప తీవ్రత రియాక్టర్ స్కేల్పై 4.2గా నమోదైంది. భూకంపానికి భయపడి ఇళ్ల నుంచి బయటకు వచ్చిన జనం చాలాసేపు ఇళ్ల? బయటనే ఉండిపోయారు. పరిస్థితి కుదుటపడ్డాక వారంతా తిరిగి తమ ఇళ్లకు తిరిగి వెళ్లారు.

## మోదీకి కృతజ్ఞతలు



**హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** తెలంగాణకు ఒక క్యాబినెట్, ఒక సహాయమంత్రి పదవి ఇచ్చినందుకు ప్రధాని మోదీకి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మోదీ కేబినెట్లో కేంద్రమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయనున్న కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఏపీలో నిఖార్సైన కార్యకర్తకు మంత్రి పదవి ఇచ్చారని ప్రశంసలు కురిపించారు. తెలుగు రాష్ట్రాలలో (ఏపీ నుంచి ఒకరు, తెలంగాణ నుంచి ముగ్గురు) బీజేపీ కార్యకర్తలకు మంత్రి పదవి దక్కడం బీజేపీ సిద్ధాంత బలానికి నిదర్శనమని అన్నారు. వారసత్వ రాజకీయ బలం లేకున్నా సిద్ధాంతాన్ని నమ్ముకొని నిలబడ్డామన్న కిషన్ రెడ్డి..తెలంగాణలో స్వతంత్రంగా 8 స్థానాలు సాధించామన్నారు. 36 శాతం ఓట్లతో బీజేపీలో కొత్త చరిత్ర సృష్టించాం. నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో 88 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అందరూ కష్టపడి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని సూచించారు. మోదీ సారథ్యంలో రాబోయే రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.

**ఏపీ బీజేపీ ఎంపీ శ్రీనివాస్ వర్మ**

మరోవైపు తొలిసారి కేంద్రమంత్రి వర్గంలో అడుగుపెట్టిన ఏపీ బీజేపీ ఎంపీ శ్రీనివాస్ వర్మ సంతోషం వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలంగా బీజేపీలో పని చేస్తున్నాను. ప్రతి కార్యకర్త నా విజయం కోసం పనిచేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తకు తప్పనిసరిగా అవకాశం వస్తుందనే దానికి నేను నిదర్శనం. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని వెల్లడించారు.

## ఏపీలో వేసవి సెలవులు పొడిగింపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటన జారీ చేసింది. ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 18న రాష్ట్రంలోని పాఠశాలల్లో బడిగంట మోగనుంది. 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో.. ఆ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెసులుబాటు కల్పించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరాయి. అందుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ఈ నిర్ణయం వెలువరించింది.

# సీఎం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు

11 ఎకరాల స్థలంలో జరుగనున్న ప్రమాణస్వీకారం

గన్నవరం ఎయిర్‌పోర్టులో ప్రత్యేక హెలికాప్టర్లను సిద్ధం

ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు లేకుండా మ్యాపింగ్







**విజయవాడ, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి కేసరపల్లి సిద్ధమవుతోంది. ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాట్లపై అధికార యంత్రాంగం ఫోకస్ పెట్టింది. 11 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు జెట్ స్పీడ్‌తో జరుగుతున్నాయి. ఐదుగురు ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో ఘనంగా ప్రమాణ స్వీకార ఏర్పాట్లు చేస్తున్నారు. సభా వేదిక, సీటింగ్, భద్రత, పార్కింగ్‌పై అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు వీఐపీల కోసం గన్నవరం ఎయిర్‌పోర్టులో ప్రత్యేక హెలికాప్టర్లను రెడీ చేస్తున్నారు. అతిథులకు వసతి కల్పనలో ఎలాంటి లోటూ లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాణ స్వీకార మెయిన్ స్టేజీ పనులు కొనసాగుతున్నాయి. ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు లేకుండా మ్యాపింగ్ చేస్తున్నారు. పార్కింగ్ స్థలాల నుంచి మెయిన్ స్టేజీకి ఈజీగా చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారులను ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖులతోపాటుగా దాదాపు లక్ష మందికిపైగా ప్రజలు వస్తారని అంచనా వేస్తున్నారు. 80 వేల మందికి సీటింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించక ముందే యాక్షన్ షురూ చేశారు. ఈసారి పాలనలో తనదైన మార్క్ చూపించలనుకుంటున్న చంద్రబాబు, కీలక అధికారుల విషయంలో ప్రక్షాళన చేపట్టారు. ఇప్పటికే వివాదాస్పద అధికారులను పక్కన పెడుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆఫీసుల నుంచి డాక్యుమెంట్లు మాయం కాకుండా చర్యలు చేపట్టారు. అమరావతి ప్రాంతంలో పెద్ద ఎత్తున జంగిల్ క్లియరెన్స్ పనులు జరుగుతున్నాయి. అంతే కాకుండా ప్రమాణస్వీకారం తరువాత జరిగే రివ్యూలకు పలు కీలక శాఖల అధికారులు రెడీ అవుతున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు పోలవరం స్థితిగతులపై వాస్తవాలతో నివేదికలు సిద్ధం చేస్తున్నారు. విద్యుత్ శాఖలో ట్రాన్స్ కో, జెన్ కో లో పరిస్థితిపై చంద్రబాబు సమాచారం తెప్పించుకున్నారు. అలాగే గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు చంద్రబాబు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు అస్కారం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజయవాడలో తాగునీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యతపై కూడా సమాచారం తెప్పించుకొని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## మాగుంట 11,12 తేదీల్లో జరుపు పర్యటనా

# కార్యక్రమాలు



**11-06-2024(రేపు):** 08.00 ఉదయం-ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుండుట. 11.00 ఉదయం-ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొనుట. 01.00 సాయంత్రం-ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుండుట. 05.00 సాయంత్రం-ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొనుట. 06.00 సాయంత్రం-ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుండుట.

**12-06-2204:** 08.00 ఉదయం-ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండుట. 11.00 ఉదయం-కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లి ఐ.టి.పార్కు వద్ద జరుగు సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రులు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనుట.






విజయవాడ సమీపంలోని రాజధాని ప్రాంతంలో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులు..

## ప్రజాస్వామ్యంలో ఇలాంటి అరాచకాలు

# దారుణం

రౌడీ చర్యలు ఖండించి తీరాల్సిందే. ఇది పిరికిపందల చర్య

వైఎస్సార్ విశేష ప్రజాదరణ పొందిన నాయకులు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ఆగ్రహం



**విజయవాడ, జూన్ 9 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో కొనసాగుతున్న టీడీపీ శ్రేణుల అరాచకాలపై సర్వత్రా ఖండనలు వినిపిస్తున్నాయి. వైఎస్ జగన్మోహన్రెడ్డి మీద ఈర్ష్య, అసూయలతో ఆయన పాలనకు సంబంధించిన ఆనవాళ్లేవీ ఉండకూదని పచ్చ మూకలు దాడులకు తెగపడుతోంది. ఈ క్రమంలో మహానేత వైఎస్సార్ విగ్రహాలను సైతం ధ్వంసం చేస్తున్నాయి. అయితే ఈ పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ దాడుల్ని ఖండిస్తూ ఓ సందేశం ఉంచారు. "రాష్ట్రంలో మహానేత వైఎస్సార్ విగ్రహాలపై అల్లరి మూకలు చేస్తున్న వికృత దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అరాచకాలు జరగడం అత్యంత దారుణం, మిక్కిలి శోచనీయం. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇలాంటి రౌడీ చర్యలు ఖండించి తీరాల్సిందే. ఇది పిరికిపందల చర్య తప్ప మరొకటి కాదు. తెలుగువాళ్ళ గుండెల్లో గూడుకట్టుకున్న వైఎస్సార్ విశేష ప్రజాదరణ పొందిన నాయకులు. తెలుగు ప్రజల హృదయాల్లో ఆయనది చెరపలేని ఒక జ్ఞాపకం. అటువంటి నేతకు నీచ రాజకీయాలు ఆపాదించడం సరికాదు, గెలుపు ఓటములు ఆపాదించడం తగదు. వైఎస్సార్ను అవమానించేలా ఉన్న ఈ హీనమైన చర్యలకు.. బాధ్యులైన వారిపై వెనువెంటనే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు.

# నాపై ఒత్తిడి తెచ్చారు



హీరోయిన్ సమీరా రెడ్డి పరిచయం అక్కర్లేని పేరు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న ఆమె సినిమాలకు సినిమాలకు గుడ్‌బై చెప్పి వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. అశోక్, జై చిరంజీవ లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచమైన ఈ భామ.. 2014లో అక్షయ్‌ని వివాహం చేసిన ఇండస్ట్రీకి గుడ్‌బై చెప్పింది. అయితే ప్రస్తుతం సమీరా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎప్పటికప్పుడు టచ్‌లోనే ఉంటోంది. అయితే నటిగా ఉన్నప్పుడు తన శరీరంలో చాలా మార్పులు వచ్చాయని తెలిపింది. కొందరు ఏకంగా సర్జరీ చేయించుకోవాలని సలహాలిచ్చాలంటూ వెల్లడించింది. ఆ సమయంలో తాను చాలా ఒత్తిడికి గురైనట్లు పేర్కొంది. సమీరా మాట్లాడుతూ..'నా కెరీర్‌లో అగ్రస్థానంలో ఉన్న రోజుల్లో నాపై ఒత్తిడి చాలా ఉండేది. చాలామంది బూబ్ జాబ్ సర్జరీ(బ్రెస్ట్ ఇంప్లాంటేషన్) చేయించుకోమని సలహా ఇచ్చారు. అందరు చేయించుకుంటున్నారు కదా.. మీకేమైందంటూ అడిగేవారు. సర్జరీ చేసుకోమని నాపై ఒత్తిడి తెచ్చారు. కానీ నాకు అది ఇష్టం లేదు. మన జీవితం ఎలా ఉంటుందో తెలియదు. నేను ప్లాస్టిక్ సర్జరీ, బొటాక్స్ చేయించుకునే వారిని తప్పుపట్టను. ఎందుకంటే నా విషయంలో సమస్యను నేను అంతర్గతంగానే పరిష్కరించుకోగలను' అని చెప్పింది.

# ప్రదీప్ రంగనాథన్‌తో ఇద్దరు హీరోయిన్లు



ప్రస్తుతం ఒకేసారి రెండు చిత్రాలు చేస్తున్నారు ప్రదీప్ రంగనాథన్. అందులో ఒకటి విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో నటిస్తున్న ఎల్ఐసీ చిత్రం. ఈ చిత్రానికి ప్రదీప్ రంగనాథన్ రూ.20 కోట్లు పారితోషికం తీసుకుంటున్నట్లు ప్రచారం హోరెత్తుతోంది. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న మరో చిత్రం డ్రాగన్. ఈ చిత్ర షూటింగ్ పూర్తి కాకముందే అశ్వంత్ మారిముత్తు దర్శకత్వంలో డ్రాగన్ అనే చిత్రంలో నటించడానికి కమిట్ అయ్యారు. ఈ చిత్ర షూటింగ్ ఇటీవల ప్రారంభమై తొలి షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. ఈ చిత్రంలోనే ఆయన సరసన ఇద్దరు సెన్సేషనల్ హీరోయిన్లు రొమాన్స్ చేయనున్నారని తాజా సమాచారం. అందులో ఒకరు అనుపమా పరమేశ్వరన్, మరొకరు మమితా బైజు అని తెలిసింది.



# దోస్ పెంచుతున్న శర్వా



అంటే తొలి రోజు కన్నా రెండో రోజు 37 శాతం ఎక్కువ మంది సినిమా చూశారన్న మాట. బాక్సాఫీస్ వద్ద వసూళ్లు కూడా ఎక్కువే రాబట్టినట్లు తెలుస్తోంది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం ఒకే ఒక్క జీవితం మూవీతో వచ్చిన శర్వా.. ఇప్పుడ మనమే చిత్రంతో థియేటర్లో సందడి చేస్తున్నారు. శ్రీరామ్ ఆదిత్య తెరకెక్కించిన ఈ సినిమా.. రెండు రోజుల క్రితం థియేటర్లలో విడుదల అయింది. కృతి శెట్టి హీరోయిన్‌గా యాక్ట్ చేసిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టర్ బ్యానర్‌పై నిర్మించారు. విడుదలకు ముందే ఆడియన్స్‌లో మంచి బజ్ క్రియేట్ చేసుకున్న మనమే సినిమా భారీ అంచనాల మధ్య థియేటర్లో రిలీజ్ అయింది. ఫీల్ గుడ్ జానర్ మూవీగా మంచి టాక్ అందుకుంది. సినిమాలో శర్వానంద్‌ను కొత్తగా చూసి ఆయన ఫ్యాన్స్ మురిసిపోయారు. తొలిరోజు మంచి వసూళ్లు సాధించి సత్తా చాటింది. రెండో రోజు కూడా బాక్సాఫీస్ వద్ద ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. ప్రముఖ ఆన్ లైన్ టికెట్ సెల్లింగ్ యాప్ బుక్ మై షోలో అందులో మనమే సినిమా టికెట్స్ తొలి రోజు 55 వేలకుపైగా అమ్ముడయ్యాయి.

# 'కల్కి' ట్రైలర్..

ప్రభాస్ హీరోగా నటించిన సైన్స్ ఫిక్షన్ అండ్ ఫ్యూచరిస్టిక్ ఫిల్మ్ 'కల్కి 2898 ఏడీ'. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనె, దిశా పటానీ ఇతర పాత్రల్లో నటించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో అశ్వినీదత్ నిర్మించిన ఈ చిత్రం జూన్ 27న విడుదల కానుంది. ఈ చిత్రంలో భైరవ పాత్రలో ప్రభాస్ నటిస్తున్నారు. ఇందులో బుజ్జి వాహనం చాలా ప్రత్యేకంగా ఉండనుంది.

అయితే, మరికొన్ని గంటల్లో కల్కి ట్రైలర్ విడుదల కానుంది. ఈ క్రమంలో ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. కల్కి ట్రైలర్ జూన్ 10న విడుదల చేస్తున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.

దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో థియేటర్స్‌లలో కూడా కల్కి ట్రైలర్‌ను విడుదల చేసే ఛాన్స్ ఉంది. అందుకు ఇప్పటికే ఆ థియేటర్స్ లిస్ట్‌ను కూడా మేకర్స్ రెడీ చేసినట్లు సమాచారం.

కల్కి సినిమా జూన్ 27న విడుదల కానున్నడంతో భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఈ వేడుక కోసం పెద్ద ఎత్తున నిర్వహిస్తుండటంతో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులను ఆహ్వానించే పనిలో కల్కి టీమ్ ఉందట. జూన్ 23న కల్కి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనున్నట్లు సోషల్ మీడియాలో ఒక వార్త వైరల్ అవుతుంది.



# చీరకట్టులో ఆషిక రంగనాథ్



కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్ అమిగోస్ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన విషయం తెలిసిందే. ఫస్ట్ మూవీతోనే తన అందం, అభినయంతో మెప్పించింది. ముఖ్యంగా ఆ సినిమాలో ఎన్నో రాత్రులు సాంగ్‌లో తన డ్యాన్స్ అండ్ గ్లామర్ షోతో అలరించింది ఆషిక. అమ్మడు అందానికి యూత్ బాగా కనెక్ట్ అయ్యారు. బాక్సాఫీస్ వద్ద ఆ మూవీ ఆకట్టుకోలేకపోయినా.. ఆషికకు మాత్రం ఫ్యాన్ ఫాలోయింగ్ బాగా పెరిగింది. ఆ తర్వాత నాగార్జున నా సామిరంగా చిత్రంతో ఈ ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఆషిక. ఈ సినిమాలో వరలక్ష్మి రోల్ లో కనిపించింది. నాగార్జున సరసన తన యాక్టింగ్ తో అదరగొట్టేసింది. టాలీవుడ్‌లో మరింత క్రేజ్ సంపాదించుకుంది. అభిమానులను కూడా పెంచుకుంది.

ఇప్పుడు తెలుగు, కన్నడ ఇండస్ట్రీల్లో వరుస అవకాశాలు అందుకొని దూసుకుపోతోంది. చేతి నిండా సినిమాలతో ఉన్న ఆషిక.. షూటింగ్స్‌తో బిజీ బిజీగా గడుపుతోంది. యితే సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది ఆషిక రంగనాథ్. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలు పోస్ట్ చేస్తూ తన ఫాలోవర్స్‌తో పలకరిస్తుంటుంది. గ్లామరస్ ఫోటోలతో సందడి చేస్తుంటుంది. మితిమీరిన గ్లామర్ షో లేకుండా క్యూట్‌గా ఉండే పిక్స్‌ను ఎక్కువగా షేర్ చేస్తుంటుంది. శారీలతో పాటు మోడ్రన్ డ్రెస్సుల్లో పోజులు ఇస్తూ కుర్రాళ్ల మతులు పోగొడుతుంది. తాజాగా ఆషిక రంగనాథ్ మరోసారి ప్లెయిన్ శారీలో మెరిసింది. స్లీవ్ లెస్ బ్లౌజ్, డబుల్ షేడ్ కలర్ శారీలో దిగిన పిక్స్‌ను షేర్ చేసింది ఆషిక.

# ప్లాన్ ఏంటి.?



డబుల్ ఇస్మార్ట్ రిజల్ట్ మీద పూరి జగన్నాథ్ కెరీర్ ఎంత డిపెండ్ అయి ఉందో తెలియదు కానీ, రామ్‌కి మాత్రం ఈ సినిమా సక్సెస్ చాలా చాలా ఇంపార్టెంట్. డబుల్ ఇస్మార్ట్ తర్వాత రామ్ చేయబోయే సినిమాలంటూ ఒకటికి రెండు ప్రాజెక్టులు వైరల్ అవుతున్నాయి. ఇస్మార్ట్ శంకర్ తర్వాత చెప్పుకోదగ్గ హిట్ లేదు రామ్ కెరీర్‌లో. అందుకే మళ్లీ సేమ్ ఫార్ములానే నమ్ముకున్నారు. ఆల్రెడీ లైగర్‌తో ఇబ్బందిపడ్డ పూరి జగన్నాథ్ తేరుకుని, డబుల్ ఇస్మార్ట్‌ని తెరకెక్కిస్తున్నారు. ముందే చెప్పిన షెడ్యూల్స్ ప్రకారం అంతా జరిగి ఉంటే, ఈ పాటికి సినిమా విడుదల కావాల్సింది. డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ ఆ మధ్య కొన్నాళ్ల పాటు ఆగింది. ముందే చెప్పిన షెడ్యూల్స్ ప్రకారం అంతా జరిగి ఉంటే, ఈ పాటికి సినిమా విడుదల కావాల్సింది. డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ ఆ మధ్య కొన్నాళ్ల పాటు ఆగింది. ఇప్పుడు మళ్లీ జోరందుకుంది. ముంబైలో ఇటీవల షెడ్యూల్ కంప్లీట్ చేశారు రామ్. రీసెంట్ రిలీజ్ స్కంథ నిరాశపరచడంతో డబుల్ ఇస్మార్ట్ మీద డబుల్ హోప్స్ పెట్టుకున్నారు రామ్. గౌతమ్ వాసుదేవమీనన్‌తో ఓ సినిమా ఉందంటూ వార్తలున్నాయి. దాంతో పాటు మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డైరక్టర్ మహేష్ బాబుకి కాల్షీట్ ఇచ్చారనే మాటలూ ఉన్నాయి. డబుల్ ఇస్మార్ట్ రిలీజ్ కాగానే రామ్ ఏం చేస్తారనే మాట ఎప్పటికప్పుడు చర్చల్లోకి వస్తోంది. గౌతమ్ వాసుదేవమీనన్‌తో ఓ సినిమా ఉందంటూ వార్తలున్నాయి. దాంతో పాటు మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డైరక్టర్ మహేష్ బాబుకి కాల్షీట్ ఇచ్చారనే మాటలూ ఉన్నాయి.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com